# హెలికాప్టర్ రైడ్‌తో ఆకాశంలో విన్యాసాలు

**ఆకాశం నుంచి విశాఖ అందాలను తిలకించే అద్భుత అవకాశం అంటూ ఆనందం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ -విశాఖ ఉత్సవ్‌కు విచ్చేసే సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఈ హెలికాప్టర్ రైడ్ సేవలను వినియోగించుకోవాలని తెలిపిన మంత్రి దుర్గేష్**



విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ నగరంలో అత్యంత వైభవంగా జరుగుతున్న విశాఖ ఉత్సవ్‌లో భాగంగా పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్‌ను రుషికొండ బీచ్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్ తదితరులు హెలికాప్టర్‌లో ప్రయాణించి విశాఖ నగర సౌందర్యాన్ని ఆకాశం నుండి వీక్షించారు. ఈ సందర్భంగా విహంగ్ అడ్వెంచర్స్ అండ్ సూర్య ఏవియేషన్ సీఈవో కెప్టెన్ సూర్య హెలికాప్టర్ యజమాని సూర్య రైడ్ వివరాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖ ఉత్సవ్ భారతదేశంలోనే అతిపెద్ద బీచ్ ఫెస్టివల్‌గా గుర్తింపు పొందిందని, దీనిని మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. "సిటీ ఆఫ్ డెస్టినీ" విశాఖపట్నం ప్రకృతి సిద్ధమైన 8వ పేజీలో



‘సాగరం నుంచి శిఖరం వరకు’ నినాదంతో..

# విశాఖ ఉత్సవ్‌కు శుభారంభం

**ఉత్సవాలను అట్టహాసంగా ప్రారంభించిన మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, కందుల దుర్గేష్, వంగలపూడి అనిత**





8లో

# ఆడిట్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

**వీఎంఆర్డీఏలో ఖాతాల నిర్వహణ, నివేదికల రూపకల్పన పక్కగా ఉండాలి -పెండింగ్ ఆడిట్ అభ్యంతరాలపై అధికారులకు కమిటీ సూచనలు -జీసీసీ, ఏయూ, ఈపీడీసీఎల్ సంస్థల ఆర్థిక కార్యకలాపాలపై సమీక్ష - పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్, సభ్యులు**




విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలోని వీఎంఆర్డీఏ, జీసీసీ, ఏయూ, ఈపీడీసీఎల్ సంస్థల పరిధిలోని వివిధ విభాగాలకు సంబంధించిన పెండింగ్ ఆడిట్ అభ్యంతరాలు, వార్షిక ఖాతాల నివేదికలపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడిట్ నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ, కాలపరిమితిలో నివేదికలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 2017-18 నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వార్షిక ఖాతాలు, నివేదికలు, అకౌంటెంట్ జనరల్ సూచనలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. పలు విభాగాల్లో ఆడిట్ అభ్యంతరాలు 8వ పేజీలో

# ఇన్నోవేటివ్ నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు

**తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో పారిశ్రామిక సంస్థల సదస్సులో హెచ్.ఆర్‌లు అభిప్రాయం**



8లో

# దావోస్ వేదికగా ఏపీకి అంతర్జాతీయ పెట్టుబడుల వెల్లువ

**చంద్రబాబు విజన్ -లోకేష్ కార్యాచరణతో గ్లోబల్ మ్యాప్‌పై ఆంధ్రప్రదేశ్ - పరిశ్రమలు, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, స్కిల్లింగ్‌లో చారిత్రక ఒప్పందాలు దావోస్‌లో మూడు రోజులు పాటు ఏపీకి అపూర్వ గుర్తింపు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రపంచ ఆర్థిక వేదిక వరల్డ్ ఎకనమిక్ ఫోరం-దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయాలు రాష్ట్ర భవిష్యత్ దిశను స్పష్టంగా చూపిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. దావోస్ పర్యటన తొలి రోజు నుంచి మూడో రోజు వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ--విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన వరుస భేటీలు ఏపీపై ప్రపంచ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు. దావోస్ తొలి రోజే యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన భేటీ ఏపీ ఆర్థిక ప్రస్థానానికి కీలక మలుపని పల్లా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి యూఏఈ అంగీకరించడం, దుబాయ్ ఫుడ్ క్లస్టర్ తరహాలో ఏపీలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదక శక్తి, పర్యాటకం, పట్టణాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులపై జరిగిన చర్చలు భవిష్యత్‌లో వేలాది ఉద్యోగాలకు దారి తీస్తాయని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్‌లు, పోర్ట్ టెర్మినల్స్, డీపీ వరల్డ్ భాగస్వామ్యంతో మౌలిక వసతుల అభివృద్ధి, విశాఖలో లూలూ గ్రూప్ మెగా మాల్ ప్రతిపాదనలు ఏపీపై గ్లోబల్ ఆసక్తికి నిదర్శనమన్నారు. రెండో రోజు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో గ్రీన్ హైడ్రోజన్, జీరో ఎమిషన్ వాహనాలపై స్పెయిన్‌కు చెందిన ఎవో సంస్థతో జరిగిన చర్చలు ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగని పల్లా పేర్కొన్నారు. అదే రోజు బ్రూక్‌ఫీల్డ్ సంస్థతో జరిగిన భేటీలో విశాఖలో గిగా వాట్ స్కేల్ క్లీన్ ఎనర్జీ ఆధారిత డేటా సెంటర్ల పనులను వేగవంతం చేయాలన్న మంత్రి లోకేష్ సూచనలు, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ తయారీ యూనిట్ల ప్రతిపాదనలు రాష్ట్ర డిజిటల్ భవిష్యత్తుకు పునాది వేస్తాయని తెలిపారు. మూడో రోజు మెటా, కాగ్నిజెంట్ వంటి గ్లోబల్ దిగ్గజాలతో జరిగిన సమావేశాలు ఏపీ ఐటీ రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తాయని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖలో స్కేలబుల్ డేటా సెంటర్లు, ఏఐ--డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్లు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం ద్వారా స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతం అవుతుందన్నారు. కాగ్నిజెంట్ ఆధ్వర్యంలో విశాఖలో డెడికేటెడ్ సెంట్రలైజ్డ్ స్కిల్లింగ్ క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన యువతకు గ్లోబల్ అవకాశాలు అందిస్తుందని చెప్పారు. దావోస్ పర్యటన మొత్తం చూస్తే... పరిశ్రమలు, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, స్కిల్లింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్?కు అపూర్వ గుర్తింపు లభించిందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇది యాదృచ్ఛికం కాదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, స్పష్టమైన విజన్‌కు, మంత్రి నారా లోకేష్ నిరంతర పర్యవేక్షణకు ఫలితమని స్పష్టం చేశారు. గతంలో పెట్టుబడిదారులను భయపెట్టిన విధానాలకు భిన్నంగా, నేడు ఏపీ పెట్టుబడిదారులకు నమ్మకమైన గమ్యంగా మారిందన్నారు.

# ఘనంగా కార్నివాల్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆర్కే బీచ్ లో కార్నివాల్ ను ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత ప్రారంభించిన ఈ కార్నివాల్ జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ నుంచి కాళీమాత ఆలయం (ప్రధాన వేదిక) వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జనపదాలు, నృత్యాలు, ఉత్తరాంధ్ర కళలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్నివాల్ కార్యక్రమంలో శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్, పర్యాటకశాఖ అధికారులు, జిల్లా అధికారులు, స్కేటింగ్, బాక్సింగ్, కళాకారులు నగర ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కశింకోట మండలం తేగాడ మోడల్ స్కూల్లో

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**కార్యక్రమంలో హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



కశింకోట, జనవరి 24, ప్రభాతవార్త;

మండలంలోని తెగాడ గ్రామం ఏపీ మోడల్ స్కూల్లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి, వంగల పూడి అనిత, కలెక్టర్ విజయకృష్ణ పాల్గొన్నారు. తేగాడా పాఠశాలలో విద్యార్థులతో సరదాగా హోం మంత్రి అనిత. ముచ్చటించారు. విద్యార్థులు క్రీడా మైదానం కావాలని కోరగా, త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తేగాడలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినీలతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు కేక్ తినిపించారు పాఠశాల ఆవరణంలో మంత్రి అనిత, కలెక్టర్ విజయ్ కృష్ణన్. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మీ విద్యార్థులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.అన్నారు ఏ పని ప్రారంభించిన ఇంటి నుండే ప్రారంభం కావాలి అని తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు అని తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో 8వ పేజీలో

# నీళ్లల్లో ప్రాణం..

**నిర్లక్ష్యపు వినోదం.. ధనార్జనకే శిల్పారామం? -వాటర్ పార్క్ మృతితో బయటపడ్డ భద్రతా లోపాలు - ప్రభుత్వ ఉద్యానవనాలు ప్రైవేట్ లాభాలకు అడ్డెకు?**



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త )

మధురవాడ శిల్పారామం పరిధిలోని జాను వాటర్ పార్క్ (స్విమ్మింగ్ పూల్)లో జరిగిన విషాద ఘటన అనేక ప్రశ్నలకు తావిస్తోంది. శనివారం సాయంత్రం ఈత కొడుతుండగా మధురవాడ సాయి ప్రియ గార్డెన్స్‌కు చెందిన కనకం ఆనంద్ (63) అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే పీఎం పాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. మృతికి గల అసలు కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

**భద్రతా చర్యలపై తీవ్ర అనుమానాలు**

వాటర్ పార్క్‌లో తగిన లైఫ్ గార్డులు, అత్యవసర వైద్య సదుపాయాలు, భద్రతా నిబంధనలు ఉన్నాయా అనే అంశాలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటన సమయంలో యాజమాన్యం నుంచి ఎలాంటి తక్షణ స్పందన లేదని, నిర్లక్ష్యమే ప్రాణ నష్టానికి కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**శిల్పారామం మార్పులపై పెరుగుతున్న ఆందోళన**

ఈ ఘటన నేపథ్యంలో శిల్పారామం నిర్వాహకుల తీరు తీవ్ర విమర్శలకు 8వ పేజీలో

# బోడెమ్మ బంగ్లా పరిరక్షణకు బ్రాహ్మణ జేఏసీ



గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త

విశాఖ జిల్లా పరిధిలోని బోడెమ్మ బంగ్లాపై జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో గాజువాకలో శనివారం బ్రాహ్మణ సంఘాల నాయకులు సమావేశమయ్యారు. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి జిల్లాలోని అన్ని సంఘాలను కలుపుతూ బ్రాహ్మణ జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ జేఏసీ తొలి సమావేశాన్ని విశాఖ నగరంలోని శంకరమఠంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎట్టి 8వ పేజీలో

## ఆనందపురం కెజిబివి పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



ఆనందపురం, జనవరి 24, ప్రభాతవార్త:

ఆనందపురం కెజిబివి పాఠశాలలో శనివారం భీమిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భీమిలి ప్రాజెక్ట్ సీడీపీఓ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు తమ ఉన్నత భవిష్యత్తు కోసం శ్రమించి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఎంఈఓ గంగరాజు మాట్లాడుతూ విద్యే బాలికల జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, చదువుతోనే స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. బాలల రక్షణాధికారి దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని బాలికలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఎస్ఐ హరీష్ బాలికలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, తమ హక్కులు తెలుసుకొని అవసరమైనప్పుడు చట్టపరమైన సహాయం పొందాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సబీనా భాను బాలికలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఆరోగ్యమే మంచి జీవితానికి పునాది అని పేర్కొన్నారు. లీగల్ ఆఫీసర్ అనిజ కుమారి బాల్య వివాహాల దుష్పరిణామాలను వివరించి, బాల్యవివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణ, కెజిబివి ప్రిన్సిపాల్ నాగమణి, సూపర్ వైజర్ రత్నం, చైల్డ్‌లైన్ ప్రతినిధి గిరిబాబు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదివితే విద్యార్థులందరూ విజేతలే - డీఈఓ ప్రేమ్ కుమార్

విశాఖపట్నం, జనవరి 24 ప్రభాతవార్త



సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో అపుస్మా మా విశాఖ యూనిట్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల నిమిత్తం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విశాఖ నగరానికి చెందిన ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సుని విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన సదస్సుకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు . పదవ తరగతి విద్యార్థిగా మీరు పొందే ధ్రువీకరణ పత్రం మీ భవిష్యత్తుకు ఆధారంగా నిలవడమే కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడుతుందని తెలిపారు . ప్రతి విద్యార్థి భయాన్ని విడనాడి మనస్సుపెట్టి శ్రద్ధగా చదివితే విద్యార్థులందరూ అత్యధిక మార్కులతో విజేతలుగా నిలుస్తారని పేర్కొన్నారు . గౌరవ అతిథి గా విచ్చేసిన ఆర్ జెడి బి విజయ భాస్కర్ పదో తరగతి విద్యార్థులు పాస్ అవ్వడానికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను తెలిపారు . దేశం రాష్ట్రం నలుమూలల నుండి మేధాసంపత్తి కలిగిన పలువురు ప్రముఖులు పాల్గొని విభిన్న అంశాలపైవారి ప్రసంగాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో విషయాలు తెలియజేసి ఉత్తేజపరిచారు . కార్యక్రమంలో అపుస్మా చీఫ్ మెంటర్ ఏ కృష్ణారెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు , ప్రాంతీయ అధ్యక్షులు ఎమ్ వి రావు , జిల్లా అధ్యక్షులు ఎమ్ వివి సత్యనారాయణ , జిల్లా కార్యదర్శి యు సురేష్ కుమార్ , కోశాధికారి జీ శేషగిరిరావు , రాష్ట్ర సహాయ కార్యదర్శి పరశురాం నగరానికి చెందిన పలు ప్రైవేట్ పాఠశాల అధినేతలు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు .

## భారతదేశ ఔన్నత్యానికి ప్రతీక వందేమాతర గీతం



### ఉవ్వెత్తున ఎగసిపడిన వందేమాతరం

విశాఖపట్నం జనవరి 24 ప్రభాత వార్త

సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ వారి ఆధ్వర్యంలో అపుస్మా సహకారంతో వందేమాతర గీతం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 3000 మంది విద్యార్థులతో వందేమాతర గీతాన్ని ముక్తకంఠంతో ఆలపించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సాంస్కృతి సాంప్రదాయాలతో దేశభక్తితో ప్రకాశిస్తున్న మన భారతదేశ ఔనత్యానికి ప్రతీకగా వందేమాతర గీతం నిలిచిందని పేర్కొన్నారు . వందేమాతర గీతాన్ని రచించిన బంకిమ్ చంద్ర చటర్జీని ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు . చక్కని కార్యక్రమాన్ని తలపెట్టిన నిర్వాహకులను అభినందించారు గౌరవ అతిథిగా విచ్చేసిన అపుస్మా చీఫ్ మెంటర్ ఏ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని సంస్కారాన్ని పెంపొందించుకొని జీవిస్తూ తద్వారా ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్వాగతం ఉపన్యాసం చేయగా భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ , కోశాధికారి జీవిస్వీ మాణిక్యాలరావు , బీవీపీ అత్యున్నత స్థాయి ప్రతినిధులు వంకాయల సన్యాసిరాజు , రమేష్ చంద్ జైన్ , ఎం వివి సత్యనారాయణ , ఎం.వి రాజశేఖర్ , సంగీత విద్వాంసురాలు పి సరస్వతి 3 వేలమంది విద్యార్థులు , అపుస్మా ప్రతినిధులు నగరానికి చెందిన వివిధ ప్రైవేట్ పాఠశాలల గురువులు పాల్గొన్నారు .

## జాతీయ బాలిక దినోత్సవం బాలికల హక్కుల పరిరక్షణకై చట్టాలు కలవు

విశాఖపట్నం జనవరి 24 ప్రభాత వార్తల



నగర సీనియర్ సివిల్ జడ్జ్, కార్యదర్శి జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ ఆర్ సన్యాసినాయుడు.

జిల్లా న్యాయసేవాసాధికారిక సంస్థ, శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త నిర్వహణలో ఎం వి డి హై స్కూల్, మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు బాలికలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బాలికల సంరక్షణ కోసము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక చట్టాలు చేశాయని, హక్కుల పరిరక్షణ, ఫోక్సో యాక్ట్ , బాల్య వివాహాల నియంత్రణ చట్టము, అక్రమ రవాణా నియంత్రణ చట్టము, మొదలగు చట్టాల గురించి విపులంగా తెలియజేశారు. గౌరవ అతిథి, ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవి రామలక్ష్మి ప్రసంగిస్తూ పాఠశాల స్థాయి నుంచి బాలికలకు విద్యతోపాటు చట్టాలపై అవగాహన కల్పించాలని, స్వీయ సంరక్షణ నేర్పించాలని 2008వ సంవత్సరం నుంచి జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. గౌరవ అతిథి ప్రభుత్వ దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే కవిత ప్రసంగిస్తూ బాలికల పట్ల లింగ వివక్షత ఉండకూడదని, భ్రూణ హత్యలు నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే. శ్రీనివాసరావు, రాజీవ్ గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, ఓ ఆల్బర్ట్, చొక్కాకుల రాంబాబు, దేవర చంద్రశేఖర రావు, పల్లా చలపతిరావు, పల్లా సాయి ప్రసాద్, సిహెచ్ రాజబాబు, స్కూల్ ప్రతినిధులు, లక్ష్మీనారాయణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధారపాలెంలో అక్రమ నిర్మాణంపై జీవీఎంసీ కొరడా



ఆరిలోవ, జనవరి 24, ప్రభాతవార్త

అనధికార బిల్డింగ్ నిర్మాణం పై జీవీఎంసీ అధికారులు కొరడా చూపారు. స్థానిక 13వ వార్డు ధారపాలెం లో సచివాలయం 12 పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా భారీ భవనం నిర్మాణం చేపట్టడంతో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఉత్తర్వులు మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ మధుసూదన్ఆదేశాలతో జీవీఎంసీ అధికారులు సిబ్బందితో కలిసి అదనపు అంతస్తుని కూల్చివేశారు. నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్ పై నుండి హై టెన్షన్ ఎలక్ట్రికల్ వైర్లు ఉండడంతో పాటు నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు చర్యలు చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ సెక్రటరీ రాము తెలిపారు. ధారపాలెంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు, అనధికార అదనపు అంతస్తులు జరుగుతున్న వాటిపై త్వరలోనే చర్యలు తీసుకుంటున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు.

## కెజిబివి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పద్మనాభం, జనవరి 24, ప్రభాతవార్త:



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కె జి బి వి పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూపర్ వైజర్ పార్వతీ మాట్లాడుతూ బాలికలు విద్యతోపాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అలాగే చిన్నవయసులోనే పెళ్లిల్లు వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ బాల్య వివాహాలను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు.అనంతరం మానవహారం నిర్వహించారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆనందపురం, జనవరి 24, ప్రభాతవార్త:

పాడి పశువులు సంరక్షణార్థం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు ఆరోగ్యాధికారి సంతోష్ కోరారు. ఆనందపురం పంచాయతీ పొడుగు పాలెంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా 24 పశువులకు సాధారణ చికిత్సలు, 12 పశువులకు గర్భ సంబంధిత తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆవు జాతి పశువులకు ముద్ద శర్మ వ్యాధి టీకాలు, మేకలకు, గొర్రెలకు పారుదు వ్యాధి టీకాలు, ఆవులు, గేదెలు, దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఆడ దూడలు మాత్రమే పుట్టే వీర్యణాళికలు ఒక డోసు రూ. 150 రూపాయలకే అందిస్తున్నామని వివరించారు. ప్రతి గురువారం ఆనందపురం పశువైద్యశాలలో పెరటి కోళ్లకు కొక్కిరి తెగులు టీకాలు వేస్తున్నామని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటుబిల్లి రమణమ్మ, కొట్యాడ రెడ్డి బాబు, మీసాల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## 'మహావృక్షం'కు సూపర్ స్టార్ కృష్ణ స్మారక అవార్డు

గాజువాక, జనవరి 24,ప్రభాతవార్త



ఇటీవల తెనాలిలో నిర్వహించిన ఎం ఎ ఎ (మా )--ఏపీ రాష్ట్రవ్యాప్త షార్ట్ ఫిలిం పోటీల్లో విశాఖ ఉక్కు నిర్వాసితులు, యువ కార్మికుల ఆవేదనను ప్రతిబింబిస్తూ శేఖర్ శకునాల నిర్మించిన 'మహావృక్షం' షార్ట్ ఫిలిం ప్రథమ ఉత్తమ షార్ట్ ఫిలింగా ఎంపికైంది. ఈ చిత్రానికి సూపర్ స్టార్ కృష్ణ స్మారక అవార్డుతో పాటు రూ.50 వేల నగదు పురస్కారం లభించింది.ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డిని మహావృక్షం టీం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీలో తిప్పల దేవన్ రెడ్డి మహావృక్షం టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిత్ర నిర్మాత శేఖర్ శకునాలను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. విశాఖ ఉక్కు కార్మికుల సమస్యలను సామాజిక స్పృహతో చిత్రంగా మలిచిన మహావృక్షం చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వై వరలక్ష్మి, గొందేసి శ్రీనివాస్ రెడ్డి, గొందేసి అప్పల రెడ్డి, ధర్మపురి చక్రి, పెద్దాడ జగదీష్, మైది తాతారావు, పితాని అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## గంగవరంలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

### -క్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

### -గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త



జీవీఎంసీ 64వ వార్డు గంగవరంలో శ్రీశ్రీశ్రీ మాధవస్వామి, మహాలక్ష్మి మఘుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ మెన్స్ అండ్ ఉమెన్స్ టోర్నమెంట్‌ను శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి పోటీలు క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను, గొందేసి శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె



గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్?లో తొలగించిన నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, ఆధార్ కార్డు బ్లాక్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు ఉక్కు యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నమ్మి రమణ, వివి రమణ, ఐఎన్‌టియుసి భాస్కరరావు, ఏఐటీయూసీ మంత్రి రవి, హెచ్ఎంఎస్ జి. సత్యరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలుతో పని భద్రత, వేతన హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సీతారాం నగర్‌లో స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు

గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త




స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 66వ వార్డులోని సీతారాం నగర్‌లో మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66వ వార్డు మాజీ కార్పొరేటర్, టిడిపి ఇంచార్జ్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. సెప్టిక్ ట్యాంక్ పైపులైన్‌లకు నెట్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, మూడు--నాలుగు సంవత్సరాలకు ఒకసారి ట్యాంకులు శుభ్రం చేయించాలని ఆయన సూచించారు. గాజువాకను ప్లాస్టిక్‌రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, కూటమి నాయకులు, శానిటరీ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ దుగపు వానిపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారిని శనివారం ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి దర్శించుకొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని,వాటిని బావి తరాలకు అందించాలని,ప్రతీఒక్కరూ ఆధ్యాత్మికచింతనకల్గిఉండాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వడ్లపూడి ఆర్ఎస్ కాలనీ గ్రామ ప్రజలు వైకాపా నాయకులు దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు పెదగదిలిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

ఆరిలోవ, జనవరి 24,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలిలో శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్ అబ్దుల్ మీరా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలు, సిబ్బంది తో కలిసి వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత కోసం రోజులో కొంత సమయాన్ని కేటాయించాలని తద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. మనం మన వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇతరులకు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ వారిని కూడా ఈ మహా యజ్ఞములో భాగ్యస్వాములు అయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలోసి వో భాస్కర్, సానిటేషన్ సెక్రెటర్లు అంబేద్కర్, యాసీన్ నాగేశ్వరరావు, వార్డు మేస్త్రి శివ గణేష్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లలిత కళలు సంస్కృతికి ప్రతీకలు



గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త

సంగీతం, నాట్యం, గానం వంటి లలిత కళలు సంస్కృతిని సజీవంగా నిలబెడతాయని సెయింట్ ఆన్స్ సొసైటీ జనరల్ కౌన్సిలర్ ఫర్ ఎడ్యుకేషన్ సిస్టర్ రోస్ మిన్ అన్నారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన చారిటీ డాన్స్ షోను ఆమె ప్రారంభించారు. డాన్స్ షో ద్వారా సేకరించిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 27 టీములు పాల్గొని నృత్య ప్రదర్శనలు ఇచ్చాయి. దాదాపు 300 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో డిగ్రీ విభాగంలో ద్వితీయ బీకాం, ద్వితీయ బిబిఏ విద్యార్థినులు ప్రథమ బహుమతి సాధించగా, ఇంటర్మీడియట్?లో ప్రథమ ఎంఇసి విద్యార్థినులు మొదటి స్థానం పొందారు. విజేతలను అతిథులు, న్యాయనిర్ణేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించగా, విద్యార్థినులు 25 స్టాల్స్ ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## విశాఖలో రికవరీ మేళా

### డిసెంబర్ నెలలో నమోదైన 77 కేసుల్లో 44 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు - 42 మంది నేరస్తులు అరెస్ట్ - రూ.కోటి 7 లక్షల 17 వేలు చోరీ సొత్తును స్వాధీనం - చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా 336 సెల్ ఫోన్లను రికవరీ - పలు ప్రాంతాల్లో 168 సీసీ కెమెరాల ఏర్పాటు - 178 అవగాహన సమావేశాల నిర్వహణ - మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త




విశాఖ నగరంలో గత డిసెంబర్ నెలలో నమోదైన డెకాయిటీ ,దోపిడీ ,ఇళ్ల చోరీలు ,స్నాచింగ్స్ ,వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు..శనివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు ..డిసెంబర్ నెలలో నగరంలో మొత్తం 77 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 42 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.కోటి 7 లక్షల 17 వేలు విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రికవరీ చేసిన వాటిలో 294 గ్రాముల బంగారం,301 గ్రాముల వెండి,రూ.1,72,500 లక్షల నగదు,15 బైకులు ,322 సెల్ ఫోన్లు, ఆటో ,బస్సు మరికొన్ని ఇతర వస్తువులు ఉన్నాయి .. కాగా పోలీసులు ఛేదించిన 44 కేసుల్లో ఒక రోబరీ , 3 పగటిపూట ఇళ్ల చోరీ ,2 రాత్రి ఇళ్ల చోరీలు , ఒక స్నాచింగ్?, 15 మోటార్ సైకిల్ దొంగతనాలు ,ఒక బస్సు దొంగతనం ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా నవంబర్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాల లో 167 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 178 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్? నిర్వహించామని తెలిపారు.. అలాగే .చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన , కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.50 లక్షలు విలువజేసే 336 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.13.31 కోట్లు విలువజేసే 8875 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ లతామాధురి ,ఏసిపి అన్నపు నరసింహమూర్తి పాల్గొన్నారు.

## గాజువాకలో డ్రైవర్ల దృష్టి పరిశీలన ప్రారంభం

### వాహనదారులు కళ్ళ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి -గాజువాక ట్రాఫిక్ సి ఐ హుస్సేన్



గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త

రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గాజువాకలోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్‌లో వాహన డ్రైవర్ల దృష్టి పరిశీలన కార్యక్రమాన్ని ట్రాఫిక్ సీఐ హుస్సేన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించనున్న ఉచిత కంటి పరీక్షల శిబిరానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. డ్రైవర్ల కంటి ఆరోగ్యం రహదారి భద్రతకు కీలకమని పేర్కొన్న సీఐ హుస్సేన్, కంటి సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వాసన్ ఐ కేర్ చేపట్టిన సామాజిక సేవ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వాసన్ ఐ కేర్ యాజమాన్యం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల ఆంధ్ర సాధు పరిషత్ మహాసభలకు లక్ష విరాళంగా ఇచ్చిన చిన్న శ్రీను

పద్మనాభం, జనవరి 24, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న అఖిల ఆంధ్ర సాధు పరిషత్ మహా సభల నిర్వాహణకి భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త మజ్జి చిన్న శ్రీను సాధు పరిషత్ అధ్యక్షులు పరమాత్మనంద గిరి స్వామికి లక్ష రూపాయల విరాళంగా శనివారం అందజేసినారు.ఈ సందర్భంగా ఆయనను పరమాత్మనందగిరిస్వామి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సభలకు హాజరైన పలు ఆశ్రమాల పీఠాధిపతుల, నెల్లిమర్ల శ్రీదుర్గా మహాపీఠం పీఠాధిపతి శ్రవణ చైతన్యనంద చిన్నస్వామి, మజ్జి చిన్న శ్రీను మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మంను కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని వారు భక్తులకు ఉద్భోదించారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ ధర్మప్రచారానికి సాధువులు చేస్తున్న సేవలు మరువలేనివని చిన్న శ్రీను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు కోటి,నాగు, సత్యనారాయణ, కె.సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలే మార్గం..డ్రగ్స్‌కు దూరం

### గ్రామీణ పండగలో పోలీసుల అవగాహన చొరవ - మత్తు పదార్థాల నివారణపై సందేశం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పెందుర్తి మండలం పులగానిపాలెం గ్రామ దేవత మర్లమాంబ పండగను పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండగను గ్రామస్తులందరూ క్రమశిక్షణతో, ఐక్యతతో, ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనే యువత ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫ్లెక్సీ ద్వారా మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, రవాణా వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్తులకు వివరించారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఎవరైనా సమాచారం కలిగి ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. క్రీడలతో పాటు సామాజిక బాధ్యతను మిళితం చేసిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో మత్తు పదార్థాలపై చైతన్యం కలిగించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించారని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ అవగాహన కార్యక్రమానికి గ్రామస్తులు హర్షాతిరేకంగా స్పందించారు.

## దేవన్ రెడ్డిని కలిసిన వైసీపీ నూతన నియామకులు

గాజువాక,జనవరి 24,ప్రభాతవార్త :



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 68వ వార్డు నుంచి జిల్లాలోని వివిధ అనుబంధ విభాగాల్లో నూతనంగా నియమితులైన నాయకులు శనివారం బీసీ రోడ్డు లోని వైకాపా క్యాంపు కార్యాలయంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమను వివిధ పదవుల్లో నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంద్రాన నూకరాజు, జీలకర్ర నాగేంద్ర, గుడివాడ జోగారావు, గోలి సునీల్, రొక్కం వెంకటరావు, ఈటి సత్యనారాయణ, గుడియా శ్రీను, గుర్రం త్రినాథ్, చంద్రపాటి ఈశ్వరరావు, మహాదాస్యం కోటేశ్వరరావు, వాకపల్లి శేఖర్, రెడ్డిపల్లి అవినాష్, గుడివాడ సాయి, రాయి గిరి తదితరులు పాల్గొన్నారు.




## టీడీపీ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులుగా యర్రంశెట్టి



**మాకవరపాలెం జనవరి 24 ప్రభాతవార్త**

అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా యర్రంశెట్టి వెంకటరమణ నియామకం అయ్యారు. ఈమేరకు పార్లమెంటరి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు కమిటీ ప్రకటించారు. మాకవరపాలెం మండలంలో జి.నగరం గ్రామానికి చెందిన వెంకటరమణ భార్య గతంలో జి.వెంకటాపురం పంచాయతీ సర్పంచ్ గా పనిచేసారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అనుచరుడుగా కాపు సామాజిక వర్గానికి చెందిన రమణ తెలుగుదేశంలో క్రియాశీలపాత్ర వహిస్తూ మండలంలో మంచి గుర్తింపు పొందారు. ఈయన సేవలకు గుర్తించిన అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా నియమించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మాకవరపాలెం మండలానికి ప్రాధాన్యత కలిపిస్తూ వెంకటరమణకు టీడీపీ పార్లమెంట్ కమిటీలో స్థానం కల్పించడం పట్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తపారుస్తున్నారు.

## నూకాంబిక ఆలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే కొణతాల సమీక్ష

**అనకాపల్లి రూరల్ జనవరి 24: (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శనివారం ఆలయాన్ని సందర్శించి పనులపై సమీక్ష నిర్వహించారు. త్వరలోనే పునః ప్రారంభం కానున్న శ్రీ అమ్మవారి దేవాలయం అభివృద్ధికి పోతురాజు గుడి , బాత్రూమ్స్, కేశఖండనశాల, మంచినీటి వసతి నిర్మాణం చేయుటకు, అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనుల పై సమీక్ష నిర్వహించారు. త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లుపై ఎమ్మెల్యే సమీక్ష చేసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో చేయవలసిన పనులకు పలు సూచనలు చేశారు. డీఈవో సుధారాణి,ఏపీ ఈపీడీసీఎల్, డీఈవో సుధారాణి, సూపరెంటెంట్ ఇంజనీర్ దుర్గేష్ కుమార్, డిప్యూటీ సపతి శ్రీనివాస్ చారి, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను ధర్మకర్తలు సూరే సతీష్, పోలిమేర ఆనంద్, దాడి రవికుమార్, మజ్జి శ్రీనివాసరావు, కాండ్రేగుల రాజారావు, వద్దాది మంగ కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, ఏఈ లు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వేల్పుల వీధి గౌరమ్మ జాతర

**అనకాపల్లి,జనవరి24:( ప్రభాతవార్త)**



ప్రసిద్ధి చెందిన అనకాపల్లి లో 171 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. గౌరీ పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారిని ప్రత్యేక అలంకారం చేసి, రథంపై పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ప్రారంభించిన మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అమ్మవారి దర్శించుకున్న. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ మౌలిక వసతులు కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్లసురేంద్ర, వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ ( పెదబాబు) లీడర్ పేపర్ ఎడిటర్ వివి రామమూర్తి, కార్పొరేటర్లు మందపాటి సునీత జానకిరామరాజు, జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్,వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. వివిధ నేలవేశాలతో ఉత్సవం సందర్శకులను బాగా అలరించింది. గౌరీ పరమేశ్వర మహోత్సవానికి ఎటువంటి రసంఘటనలు జరగకుండా డీఎస్పీ శ్రావణి, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణఉత్సవకమిటీ సభ్యులు వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథాలు సద్వినియోగపరచుకోండి : ఎమ్మెల్యే రాజు

**చోడవరం,జనవరి 24, ప్రభాతవార్త:**



స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోనూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించిన ప్రభుత్వం అవసరమైన స్వచ్ఛ రథాలను అందజేస్తుందనీ వాటిని సద్వినియోగపరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు సూచించారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినాడే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అందుచే ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తాచెదారాలను ఏర్పాటు చేసిన డంపింగ్ ప్రాంతాలకు తరలించాలన్నారు నివాస గృహాల వద్ద ఏర్పాటు చేసిన డ్రైనేజీల్లో చెత్తను పారవేయకుండా ఎప్పటికప్పుడు పూడికలు తొలగించి మురుగనీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ,మాజీ ఎంపీపీ పెదబాబు, యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు, దేవరపల్లి వెంకట అప్పారావు,పప్పు శ్రీను, పార్ధు, ఎంపీటీసీ పి.రూపాదేవి, చిన్న, వార్డు సభ్యులు సంతోష్,ఈఓపీఆర్డీ అర్జునరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం

**మాకవరపాలెం జనవరి 24 ప్రభాతవార్త**




జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. ఈమేరకు శనివారం మండల పరిషత్ కార్యలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. మండల ప్రతేకాధికారి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమంతో పాటు జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై మానవహారం చేపట్టిన అధికారులు బాలల హక్కులపై ప్రతిజ్ఞ చేశారు. ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను కాపాడుదాం అని నినాదాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ రమేష్ ప్రతిజ్ఞ పాఠవాన్ని చదవగా ఇతరులు అనుసరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చాయి సుధా, డిప్యూటీ ఎంపీడీవో మేరీ జోన్స్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణమ్మ,సత్యవతి, మండల విద్యాశాఖ అధికారి అచ్యుతరావు, విద్యుత్ శాఖ ఇంజనీర్ బాలకృష్ణ, వెలుగు ఏపీఎం మంగ, ఉపాధి పథకం ఏపీవో కాశి, ఎం పి హెచ్ ఓ సత్తిబాబు,వెలుగు సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పట్ల వివక్షత తొలగించేందుకే బాలికల దినోత్సవం

**చోడవరం, జనవరి 24, ప్రభాతవార్త**




జాతీయ బాలికల దినోత్సవం శనివారం స్థానిక పి ఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్వైజర్ బి శాంతిప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎదిగే హక్కు బాలుడుతో పాటు బాలికకు కూడా సమానంగా ఉండాలని, దేశవ్యాప్తంగా బాలికల పట్ల కొనసాగుతున్న వివక్షతను తొలగించి వారి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా 2009 నుండి ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జాతీయ బాలిక దినోత్సవం కేంద్ర మహిళా మహిళా అభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నారని చెప్పారు. అలాగే బాలికల హక్కులపై అవగాహన కల్పించడం బాలికల విద్య ఆరోగ్యం పౌష్టికాహారం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి లక్ష్యాలు గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు, వాటి వలన జరిగా అనర్థాలు కోసం కూడా వివరించడంతోపాటు పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం మల్లికార్జున రావు, అంగన్వాడీ కార్యకర్తలు, సి.హెచ్. ఓ ఏ.ఎన్.ఎం పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా అనకాపల్లి ఉత్సవ్

- జిల్లా వైభవం చాటేలా నిర్వహించాలి
- అనకాపల్లి ఉత్సవాలను విజయవంతం చేయాలి
- కలిసి పనిచేద్దాం జిల్లాకు మంచి పేరు తీసుకువద్దాం
- రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి, జనవరి 29:( ప్రభాతవార్త)**



అనకాపల్లి జిల్లా వైభవం చాటేలా, సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా అనకాపల్లి ఉత్సవాలను నిర్వహించాలని హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులను అదేశించారు. విశాఖ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లాలో జనవరి 29,30 తేదీలలో నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ కుమార్, కార్పొరేషన్ల చైర్మన్లు పీలాగోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్యబాబు, మల్ల సురేంద్ర, జిల్లా అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంటు ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్న జనవరి 29,30 తేదీలలో అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో శాసనసభ్యులు అందించిన సూచనలు స్వీకరించి అమలుచేయాలని తెలిపారు. జిల్లా గుర్చి తెలియజేసుకొనే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా మనకు లభించిదని, జిల్లా వైభవం చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జిల్లా సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్, కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలు, వేదికల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి సంఘటనలు జరుగకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బోటింగులో ప్రతి ఒక్కరు లైఫ్ జాకెట్ ధరించాలని, గజఈతగాళ్లను నియమించాలని తెలిపారు. భద్రతా ఏర్పాట్లకు సిబ్బంది ని నియమించాలని తెలిపారు. కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, ఎవరైనా సమస్యలు సృష్టించాలని ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ నెల 29 , 30 తేదీలలో అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు చోట్ల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కొండకర్ల ఆవ, తిక్కవానిపాలెం, అనకాపల్లిలలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఆర్డిఒ షేక్ ఆయిషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎలమంచిలి జనవరి 24, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం హరిపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు అన్నారు. గ్రామాలలో ఉచిత శిబిరాలను రంగనాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధూళి రంగనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చయ్య నాయుడు ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 31వ తేదీ వరకు ప్రతి గ్రామంలో జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహిం గా గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతుందన్నారు. పశు సంపదను రక్షించుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మరో బృహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ శిబిరాల్లో పశువులకు వైద్య చికిత్సలు, నట్టల నివారణ, మందులు పంపిణీ గర్భకోస వ్యాధి నిర్ధారణ, టీకాల పంపిణీతోపాటు శాస్త్రీయ పశు పోషణ పై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది హరిపురం కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అనకాపల్లి వాసి సిరివెన్నలకు అరుదైన గౌరవం విగ్రహావిష్కరణ నేడే

**అనకాపల్లి, జనవరి 24: ( ప్రభాతవార్త)**



ప్రముఖ సాహితీ వేత్త అనకాపల్లి వాసి దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి కి అరుదైన గౌరవం ఆయన జన్మస్తలమై నఅనకాపల్లి లో దక్కనుంది. ఆయన కాంస్య విగ్రహాన్ని స్థానిక గాంధీ నగరంలో ఆదివారం సాయంత్రం ఆవిష్కరించనున్నారు. స్థానిక నర్సింగరావుపేటకు చెందిన దివంగత సీతారామశాస్త్రి కుటీబీకులతోపాటు ఇక్కడే ఉండేవారు. ఇందుకు గుర్తింపుగా అనకాపల్లి లోనే ఆయన కొంస్యవిగ్రహం ఏర్పాటు కావడం ప్రత్యేకతను సంతరించుకుంది. తానా సాహిత్య విభాగం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనకాపల్లి సిరివెన్నెల కళాపీఠం ఆధ్వర్యంలో అనకాపల్లి, గాంధీనగరం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేతుల మీదగా ప్రముఖ సినీ గీత రచయిత పద్మశ్రీ సిరివెన్నెల (చెంబోలు) సీతారామశాస్త్రి కాంస్య విగ్రహవిష్కరణ జరుగుతుంది. అనంతరం పెంటకోట కన్వెన్షన్ హాలు లో కొణతాల రామకృష్ణ సభాధ్యక్షులుగా సిరివెన్నెల సీతారామశాస్త్రి సభా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ గౌరవ అతిథులుగా, అవనిగడ్డ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, తానాపూర్వ అధ్యక్షులు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహకులు డా తోటకూర ప్రసాద్, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ముఖ్య అతిథి గా సిరివెన్నెల ధర్మపత్ని చెంబోలు పద్మావతి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ గీత రచయిత రామ జోగయ్య శాస్త్రి, ప్రముఖ సినీ దర్శకులు వి ఎన్ ఆదిత్య , జీవీఎంసీ 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## బాల్యవివాహాల అరికట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలి

ఏటికొప్పాకలో జాతీయ బాలికల దినోత్సవం... ఎంపీపీ రాజన శేషు

**ఎలమంచిలి జనవరి 24, ప్రభాతవార్త**




మండలంలోని మేజర్ పంచాయతీ అయినా ఏటికొప్పాక గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజన్నశేషు మాట్లాడుతూ బాలికలు ధైర్యంగా ఉండాలని, పట్టుదలతో చదువుకుని మంచి ఫలితాలు రాబట్టాలని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలల కోసం మనమందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, మాజీ సర్పంచ్ చిరంజీవి, సూపర్వైజర్ స్థానిక అంగనవాడి టీచర్లు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నరసాపురంలో పశు వైద్య శిబిరం

**కసింకోట జనవరి 24, ప్రభాతవార్త**

కసింకోట మండలంలోని అమీనా సాహెబ్ పేట నరసాపురం గ్రామాలలో శనివారం రోజున పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నర్సింగబిల్లి పశువైద్యాధికారి డా. ఆల్ఫోన్సా జార్జ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డా. ఆల్ఫోన్సా జార్జ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలలో భాగంగా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో పెద్ద జంతువులు, దూడలు, గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు (డీ-వార్మింగ్) అందించి ఉత్పాదకత, రోగనిరోధక శక్తి పెంపు మరియు మరణాల తగ్గింపునకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమానికి మందపల్లి శివ, కే వెంకటేష్ పాల్గొన్నారు.

## నేడే సూర్యనారాయణ స్వామి రధసప్తమి జాతర మహోత్సవం

**అనకాపల్లి,జనవరి24: ( ప్రభాతవార్త)**



మండలంలోని రాజుపాలెం సూర్యనారాయణ స్వామి ఆలయం మరో అరసవిల్లి గా బాసిల్లు తోంది. సర్యనారాయణ స్వామి తోపాటు లివింగ్ దేవాలయాల సమూహంగా ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సంతరించు కోవడం లో ప్రసిద్ది గాంచింది. ప్రతి ఏటా మాదిరిగానే ఆదివారం రథసప్తమి పర్వదిన సందర్భంగా పెద్దఎత్తున జాతర మహోత్సవం నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు పూర్తి చేశారు. ఈ ఆలయం అబివృద్ధిలో మాజీ మండలాద్యక్షులు దివంగత కొణతాల బాబూరావు అత్యంత కీలకమైన పాత్ర వహించారు. అందుకు గుర్తింపుగా ఆలయ ప్రాంగణంలో దివంగత బాబూరావు విగ్రహాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అనకాపల్లి గాజువాక జాతీయ రహదారిలో కొప్పాక గ్రామసమీపంలోని రాజుపాలెం బ్రహ్మాద్రిగిరి కొండపై వేంచేసియున్న సూర్యనారాయణ స్వామి వారిని రథసప్తమి సందర్భంగా ఆదివారం తెల్లవారు నుండి రాత్రి పొద్దపోయేవరకు అనకాపల్లి జిల్లా నలుమూలల నుండి తండోపతండాలుగా బక్తులు తరలివచ్చి సూర్యనారాయణ స్వామివారి ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా అదేరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక జానపద నృత్యప్రదర్శనలు , వివిధ స్టేజి ప్రదర్శనలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త చర్యగా జిల్లా ఎస్పీ తుహిన్ సింహ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయుని కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు

**అనకాపల్లి రూరల్ జనవరి 24 :(ప్రభాతవార్త)**



ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో అన్ని పాఠశాలల్లోన శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక జీవీఎంసీ ఎం హెచ్ ఎస్ స్కూల్ నందు జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగు ను ఆయన శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ముఖ్యంగా ఎస్ఎస్సి 100 డేస్ యాక్షన్ ప్లాన్ పక్కాగా అమలు జరగాలని సత శాతం ఉత్తీర్ణత సాధించి అనకాపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఈ క్లస్టర్ సముదాయం లో అజెండా ప్రకారం నేర్చుకున్నటువంటి అంశాలను స్కూల్లో టీచర్స్ పక్కాగా అమలు జరపాలని ప్రైమరీ స్కూల్ కి సంబంధించి జి ఎఫ్ ఎల్ ఎన్ 75 డేస్ యాక్షన్ ప్లాన్ అన్ని పాఠశాలలో పక్కాగా అమలు జరపాలని, పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంపుదలకు ఇప్పటినుంచే ప్రయత్నాలు చేయాలని, పాఠశాలలో ఉన్న విద్యార్థులను మధ్యలో డ్రాప్ కాకుండా చూడాలని సూచించారు. కాంప్లెక్స్ మీటింగ్స్ ను సద్వినియోగం చేసుకొని సృజనాత్మకత నైపుణ్యం విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ సీసీ వెంకటేశ్వరరావు ఆర్పీలు గోవిందరావు సి ఆర్ పి లు నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిపిఆర్ చికిత్సపై అవగాహన సదస్సు

**అనకాపల్లి జనవరి 24 :(ప్రభాతవార్త)**




అనకాపల్లి రోటరీ క్లబ్ , ఎన్టీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగరం హైస్కూల్లో విద్యార్థులకు ప్రథమ చికిత్స సిపిఆర్ ఏ విధంగా చేయాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల సేవ కార్యక్రమంలో భాగంగా గాంధీనగరం జీవీఎంసీ హై స్కూల్లో శనివారం సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించామని ఆయన తెలియజేశారు. ముఖ్య అతిథిగా. ఎన్టీఆర్ ఆసుపత్రి డాక్టర్ పృద్వి మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులకు తక్షణమే సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కెవిపిఎస్ ప్రకాష్ రావు, కోశాధికారి బి సర్వారావు, హెచ్ఎం టి సంధ్యారాణి, క్లబ్ సభ్యులు సాన తిరునాద్, కాదా బాబురావు,తదితరులు పాల్గొన్నారు

## గౌరీ పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి రూరల్ జనవరి 24:(ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవం శనివారం సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు పూజ సామాగ్రితో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదగా గౌరీ పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి భక్తులు పాల్గొన్నారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించాలి
- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ
- హోం మంత్రి వంగలపూడి అనిత









**కసింకోట, జనవరి 24, ప్రభాతవార్త;**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం ఉదయం కశింకోట మండలం తేగాడ మోడల్ పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పారిశుద్య సిబ్బందిని సన్మానించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల రాష్ట్రంలో ఏదో ఒక నియోజకవర్గంలో పాల్గొంటున్నారని, ప్రతిచోట మంత్రులు, శాసనసభ్యులను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని, మరుగుదొడ్డి లేనిచోట్ల మరుగుదొడ్డి నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ఇంటినుండే ప్రారంభం కావాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో సరదాగా ముచ్చటించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందని తెలిపారు. బాలికలు ధైర్యంగా ఉండాలని, కొంతమంది పిల్లలు సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చిన్న, చిన్న పొరపాట్లు వలన పిల్లల జీవితాలను నాశనం చేసుకోకూడదని, మంచిగా చదువుకొని మహోన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. చట్టాలపై అవగాహన చేసుకోవాలని తెలిపారు.విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు క్రీడా మైదానం కావాలని కోరగా, త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.




# గిరిజన క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం: అరకు ఎంపీ తనుజారాణి

**పాడేరు,జనవరి24, ప్రభాతవార్త**

గిరిజన క్రీడాకారులకు ఎల్లప్పుడూ తను తన కుటుంబం అండగా ఉంటామని అరకు ఎంపీ గుమ్మ తనుజారాణి పేర్కొన్నారు. శనివారం అంబేద్కర్ ఇండోర్ స్టేడియం పున ప్రారంభోత్సవం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌తో కలిసి అరకు ఎంపీ గుమ్మ తరుజారని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన క్రీడాకారులు ప్రోత్సహించడానికి ఎంపీ నిధుల నుండి 20 లక్షలు అందజేసినట్టు తెలియపరిచారు. గిరిజన యువతకు క్రీడల్లో శిక్షణ పొందేందుకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ స్టేడియం దోహదపడుతుందని తెలిపారు.ఇండోర్ స్టేడియం పాడు అయినప్పటికీ గిరిజన క్రీడాకారులు క్రీడల్లో ముందుండాలని ఆలోచనతో అలాగే ఆటని కొనసాగించే దృశ్యం ఆమె కంటపడి ఆమెకు మరమ్మతులు చేయించాలనే ఆలోచన తట్టిందని తెలిపారు. జిల్లా కలెక్టర్



దినేష్‌కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో అంబేద్కర్ ఇండోర్ స్టేడియం పునఃప్రారంభం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడు ఇండోర్ స్టేడియం ని సద్వినియోగం చేసుకొని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో



పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, మాజీ ఎమ్మెల్యే గిడ్డిశ్వరి, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి, స్కూలు యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షలఎంపీ నిధులతో సిమెంట్ ప్లాట్ ఫామ్ నిర్మాణానికి శంకుస్థాపన

**డుంబ్రిగుడ: జనవరి: 24, ప్రభాతవార్త**



మండలంలోని జైపూర్ జంక్షన్ వద్ద గల ఇంగ్లీష్ మీడియం బాలికల ఆశ్రమ పాఠశాలలో భోజనశాల ఎదురుగా సిమెంట్ ప్లాట్ఫామ్ నిర్మాణానికి ఎంపీ నిధులు రూ 20 లక్షలతో శనివారం స్థానిక మండల ఎంపీపీ బీఈశ్వరి,, జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ లు శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్న విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఉపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ అభ్యర్థన మేరకు ఈ ప్లాట్ఫామ్ నిర్మాణానికి ఎంపీ తనుజరాని నిధులు మంజూరు చేసిందని ఎంపీపీ ఈశ్వరి తెలిపారు. విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనందరావు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పీ పరశురాం, వైసిపి మండల సీనియర్ నాయకులు బి. సింహాచలం, కృష్ణారావు, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మురళి, సాగర పంచాయతీ ఎంపీటీసీ దేవదాస్, గుంటసీమ ఎంపీటీసీ పాపారావు,సర్పంచు నాగేశ్వరరావు, పోతంగి వైస్ సర్పంచి జగ్గు నాయుడు, మాజీ వైసీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఎం పి టి సి రామారావు వైసీపీ నాయకులు చిరంజీవి దాసు, తున్నత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోదొడ్డిలో పశువైద్య శిబిరం

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**



లోదొడ్డి పంచాయితీ కేంద్రంలో శనివారం ప్రభుత్వ పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పశువులు 112, గేదెలు 46, మేకలు 211, కోళ్ల 1, 123కు లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, సచివాలయ పశు వైద్య సహాయకులు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ రైతు లబ్ధిదారులు వాటా చెల్లించి పశువులు బీమాను నమోదు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు,. రమణమ్మ, అమ్మిరాజు, కృష్ణ, రవి, రైతులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో " ఈనారీపై శిక్షణ"

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**



ప్రతీ మహిళ పొందుతున్న రుణలబ్ధి, పొదుపు లక్ష్యాలను చెప్పడమే ఈ నారీలు చేయాల్సిన ప్రధాన విధులను రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యదర్శి ఎస్. దేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జడ్డంగి, చికిలింత క్లస్టర్ ల పరిధిలో ఈనారీలు, సిఆర్పీలు, వి. ఓ ఏ లు కలిపి 64 మందికి శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రతీ నెలలో 8 రోజులు పాటు గ్రామాల్లో మహిళా సంఘాలు వద్దకు వెళ్లి వారి పొదుపు, అప్పులు వివరాలను వ్రాసి ఈనారీలు, సి ఆర్పీలు కూడా వివరించాలని సీసీ రామకృష్ణ అన్నారు. ఈనారీలు చేయాల్సిన పనులను తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మహిళా కార్యదర్శి సాగిన దేవి, ట్రెజరర్ కోసూరి లక్ష్మీ, ఏ. పి. యం. రామాంజనేయులు, సీసీ లు రామకృష్ణ, లింగమ్మ, చిలకమ్మ, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, 90 మంది వి. ఓ ఏ లు, ఈనారీలు, సి ఆర్పీలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రూ.3 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**చింతూరు జనవరి 24 ప్రభాతవార్త**



అక్రమంగా తరలిస్తున్న రూ మూడు లక్షల విలువైన 6 కేజీల గంజాయి చింతూరు పోలీసులకు శనివారం పట్టుబడింది. గంజాయిని తరలిస్తున్న కర్నూలు జిల్లాకు చెందిన పశుపల జగన్నాథ్ అనే వ్యక్తి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిచ్చినట్టు చింతూరు ఎస్సై ప్రభాతవార్తకు తెలిపారు.

## వైస్సార్సీపీ కార్యకర్త కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం ఏ. బి. కాలనీ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త పసగడుగుల ప్రసాద్ ఇటీవల మరణించారు. శనివారం ఏ. బి. కాలనీ లో వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ ఇన్ ఛార్జి నాగులపల్లి ధనలక్ష్మీ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులుతో కలిసి సూర్యప్రసాద్ కుటుంబీకులకు 100 కిలోలు బియ్యం, రూ. 20 వేలు నగదుని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళికృష్ణ, రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మీ, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు , రంపచోడవరం నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు అధ్య రమేష్, అమీనాబాద్ సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, జుర్రా జాన్ బాబు, పోసిన అప్పారావు, చేదులూరి ఆర్జిబాబు, శేషగిరి , ముంగారి నాని సురేష్, రాజవొమ్మంగి మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ కొప్పిశెట్టి దుర్గబాబు, మంగ వినోద్ , కర్రి చిన్న రాజు పాల్గొన్నారు.

## కల్లేరు ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

**చింతూరు జనవరి 24 ప్రభాతవార్త**

చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ శనివారం కల్లేరు ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని, పాఠశాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు జారీ చేశారు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం, సక్రమంగా మెనూ అమలు చేయడం లేదని ఆరోపణలు రావటం, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు అందడంతో స్పందించిన ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనాలు చేస్తున్న విద్యార్థులతో ప్రాజెక్ట్ అధికారి వారికి అందుతున్న మినును అడిగి తెలుసుకున్నారు, మెనూ సక్రమంగా అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

## రిపబ్లిక్ డే పోటీల్లో ఏ. బి. కాలనీ విద్యార్థుల ప్రతిభ

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**



శనివారం పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో రాజవొమ్మంగి మండలం ఏ.బి.కాలనీ విద్యార్థులు ప్రతిభను చాటారు. స్కిట్ లో మొదటి బహుమతి, సాంస్కృతిక పోటీల్లో రెండో స్థానాన్ని సాధించారు. విద్యార్థినులకు బహుమతులను ఏ జెన్సీ డి. ఇ. ఓ వై. మల్లేశ్వరరావు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. పోసి కుమారి, ఉపాధ్యాయులు చిన్నంశెట్టి చిట్టిబాబు, జర్తా లోవరాజు, లీలా భవాని, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**పాడేరు,జనవరి 24 ప్రభాతవార్త**



చదువుల తల్లి సరస్వతిదేవి వసంతపంచమి సందర్భంగా పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస చార్యక్ర మానికి తల్లిదండ్రులు చిన్నారులు అధిక సంఖ్యలో హాజరై సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని వారివారి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.180 మంది పిల్లలకు అక్షరాజ్యాని కార్యక్రమం జరిగింది. ఈ వాక్యక్రమునికి పాఠశాల ప్రిన్సిపాల్. ఐ.రాజేష్, డివిఎం మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనాటి బాలికలే రేపటి ఆశాకిరణాలు

- ఘనంగా జిల్లా స్థాయి జాతీయ బాలికల దినోత్సవం

**పాడేరు,జనవరి24, ప్రభాతవార్త:**



జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి "జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించచారు.ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ భారత సంస్కృతిలో మహిళల పాత్ర, సంస్కృతి, సంప్రదాయాలలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత, గౌరవప్రదమైన స్థానం ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" అన్న సూక్తిని పాటిస్తూ, బాలికలను గౌరవించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 700మంది బాలికలు పాల్గొన్నారు. పిల్లలు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులకు ఆలరించాయి. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. అనంతరం బాలికల రక్షణ మరియు విద్యపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా బాలల సంరక్షణ విభాగం, శిశు గృహ, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, పాఠశాలల అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## 28 నుండి మ్యూజియం, గార్డెన్ కార్మికులు సమ్మె

**అరకులోయ,జనవరి 24, ప్రభాతవార్త**



పాడేరు ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 28వ తేదీ నుండి సమ్మె బాట పట్ట నున్నారు. ఈ మేరకు శనివారం గిరిజన మ్యూజియం కార్మికులు ముందస్తు నోటీసును మ్యూజియం అసిస్టెంట్ మేనేజర్ శారద కు, గార్డెన్ కార్మికులు మేనేజర్ బొంజు బాబుకు అందజేశారు. కాగా ఇదే విషయమై ఈనెల 8 వ తేదీన కూడా కార్మికులు స్థానిక అధికారులకు సమ్మె నోటీసును అందజేసిన విషయం విదితమే. గత కొంత కాలంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, సీనియార్టీ ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, చట్ట ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం రిటైర్మెంట్ బెన్ఫిట్ స్కీం, మృతి చెందిన కార్మికులకు మట్టి ఖర్చులు 20 వేల రూపాయలు ఇవ్వాలన్న ప్రధానమైన డిమాండ్లతో సమ్మెలోకి వెళుతున్నట్లు ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి దాడి రాజు, గౌరవ అధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు లు ఈ సందర్భంగా తెలియజేశారు. గత కొంతకాలంగా డిమాండ్లు పరిష్కారం కై అధికారులకి విన్నవించిన పట్టించుకోలేదని దీంతో తప్పనిసరి పరిస్థితులలో కార్మికులు సమ్మెలోకి వెళుతున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూనియన్ నాయకులు బృందంతో చర్చించి డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వంతల రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రతి ఒక్క పౌరుడికి ప్రాధమిక హక్కు: ఎంపీడీవో ప్రేమ్ సాగర్

**డుంబ్రిగూడ: జనవరి: 24, ప్రభాతవార్త**



ఓటు ప్రతి ఒక్క ప్రాథమిక హక్కులని స్థానిక ఎంపీడీ వో ప్రేమ్సాగర్ చెప్పారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయల నుండి మండల మూడు రోజుల జంక్షన్ వరకు ర్యాలీని చేపట్టి మానవహారాన్ని నిర్వహించారు. ఓటు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సామాన్య దేశ పౌరుడు దేశ చరిత్రనే మార్చగలిగే ఆయుధం ఓటునని అటువంటి పవిత్రమైన ఓటును ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్క అర్హత గల యువత ఓటు హక్కును పొంది ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకో వాలని ఎంపీడీవో చెప్పారు. అనంతరం ఓటు హక్కు దరఖాస్తు విధానంపై నిబంధనలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు టి సుబ్బారావు, టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, పోతంగి సర్పంచ్ వెంకట్రావు, వివిధ శాఖల అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**పాడేరు,జనవరి24, ప్రభాతవార్త**







అల్లూరి సీతారామ రాజు జిల్లా నూతన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డిఎంఏసి) నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ గా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ను నియమించగా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా పాడేరు వార్త సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ పి.సత్యనారాయ ణ(ఏపీయుడబ్ల్యుజే), బి.నాగరాజు (ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్),డి.శివబాబు (ఈటివి), వి.హరిబాబు (ఎబిఎన్), పిడి చక్రవర్తి (ఆంధ్ర ప్రదేశ్ బ్రోడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్) లతో పాటు జిల్లా కమిటీలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులను, సమాచారశాఖ డీపీఅర్ఓను,ఆర్టీసీ అధికారులను,మెడికల్ అండ్ హెల్త్, రైల్వే,కార్మిక శాఖ,గృహ నిర్మాణ శాఖ లకు సంబంధించిన అధికారులను,రిటైర్డ్ రెవెన్యూ,ఐ అండ్పి ఆర్ అధికారులను జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జర్నలిస్ట్ సంఘాలకు నూతన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పూజారిగూడ గ్రామానికి పాఠశాల భవనం ను ఏర్పాటు చేయండి

**అరకులోయ,జనవరి 23, ప్రభాతవార్త**



అరకులోయ మండలం కొత్తబల్లుగూడ పంచాయతీ పరిధిలోకి వచ్చి పూజారిగుడ గ్రామంలో పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం పూజారిగుడ గ్రామస్తులు శెట్టి దాసు బాబు, శెట్టి సుమన్ రాజు, కృష్ణ ప్రసాద్‌రావు, రఘు సూర్యారావు, డొంబు, రాజకుమార్, స్వాబి రాజు, సురేష్ కుమార్, జగన్, సింహాచలంగ్రామంలో పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల భవ నం లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గతంలో గ్రామం లో ఎంపీపీ ప్రత్యేక పాఠశాల మంజూరు అయ్యిందని, ఇద్దరు ఉపాధ్యాయులు కూడా ఉన్నారని, అయితే ఇంతవరకు పాఠశాల భవనాన్ని మాత్రం ఏర్పాటు చేయలేదని చెప్పారు. పాఠశాల లో మూడు గ్రామా లకు చెందిన 50 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలియజేశారు. చెట్టు కింద ప్రస్తుతం పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల దాటిన పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వ పాలకులు స్పందించి పూజారిగుడ గ్రామంలో ఉన్న పాఠశాలకు భవనాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు తప్పనిసరి

**అడ్డతీగల, జనవరి 24, ప్రభాతవార్త**



మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ కార్డ్ నమోదు చేసుకోవాలని అడ్డతీగల తాసిల్దార్ ఎన్ .దొరకయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ వారి కార్యాలయంలో ఎన్ .దొరకయ్య మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వారి ఆదేశాల మేరకు 53 రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకునే విధంగా బి ఎల్ వో లు అవగాహన కల్పించి దరఖాస్తులు తాసిల్దార్ కార్యాలయంలో గాని, బి ఎల్ ఓ లకు గాని దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ ఎన్రోల్మెంట్ చేసుకునే విధంగా అవగాహనపై కల్పించుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం

**అడ్డతీగల, జనవరి 24, ప్రభాతవార్త**



స్థానిక అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పండా సతీష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో మొక్కలు నాటడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమవుతుందనే అంశంపై సిబ్బంది, రోగులకు వివరించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసన్నదేవి, రేష్మా సుల్తానా, ఊహ, దేవుడు, రవణ రెడ్డి తదితరులు, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ట్రాక్టర్‌ను ఢీ కొన్న డి.సి.యం.వ్యాన్..

- డీసీయం వ్యాన్‌లో అక్రమంగా పశువులు రవాణా...

**ఎటపాక, జనవరి 24, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామ శివారు ప్రాంతంలో జాతీయ రహదారిపై ట్రాక్టర్ ను డీసీఎం వాహనం ఢీ కొన్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాలు ప్రకారం ఒరిస్సా రాష్ట్రం నవరంగపూర్ నుండి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న డి.సి.యం. వ్యాన్ నెల్లి పాక గ్రామ ప్రాంతం లో జాతీయ రహదారి పై మలుపు తిరుగుతున్న ట్రాక్టర్ ను చింతూరు వైపు నుంచి వస్తున్న వ్యాన్ ఢీ కొట్టింది.దీంతో అక్రమ పశువులు బాగోతం బయటపడింది. పోలీసుల కళ్ళు కప్పి పశువులను తరలించే క్రమంలో వాహనం ఢీ కొనడంతో డ్రైవర్ అక్కడ నుండి పారిపోయాడు.అనుమానం కలిగి స్థానికులు వాహనంలో పశువులను చూసి స్థానిక ఎస్సై అప్పలరాజు కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై వ్యాన్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ పశువులు రవాణా....ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ పశువుల రవాణా యదేచ్ఛగా సాగుతుంది. చింతూరుకు సరిహద్దుగా ఉన్నటువంటి ఒరిస్సాలోని పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న సంతల్లో పశువులను కొనుగోలు చేసి ఆంధ్ర మీదుగా తెలంగాణ లోని హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలకు పశువుల రవాణా చేస్తున్నారు.పశువులను వాహనాల్లో రవాణా చేస్తే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని నడిపించుకుంటూ రోడ్లపై వందల కిలోమీటర్లు తీసుకెళ్తున్నారు .పశువుల వ్యాపారస్తులు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఏజెన్సీలో కొనసాగుతుంది.అక్రమ పశువులను రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని గో సంరక్షకులు ప్రజలు కోరుతున్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరి మృతి ఇద్దరికి గాయాలు

**డుంబ్రిగూడ: జనవరి 24, ప్రభాతవార్త**



మండలంలోని పంతలచింత గ్రామ సమీపంలోని జాతీయ రహదారి మలుపులో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి చెందిన సంఘటన దీనికి సంబంధించి స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు కితలంగి పంచాయతీ పింపుల్గుడ గ్రామానికి చెందిన గొల్లోరి సుబ్బారావు (25) అనే యువకుడు డుంబ్రిగుడ నుంచి అరకు వైపునకు వెళ్తుండగా, అరకు నుంచి పాడేరువైపు వస్తున్న బైకు పొంతన చింత ల గ్రామ సమీపంలో గల మలుపులో బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో సుబ్బారావు అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందారన్నారు. మరో ఇద్దరు గాయాలతో కొట్టుమిట్టడాడుతుండగా క్షతగాత్రులు అరకులోయ ఆసుపత్రిలో తరలించి అక్కడి వైద్యులచే చికిత్స పొందుతున్నారని ఎస్సై చెప్పారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## స్థానిక ఎన్నికల గెలుపునకు కృషి చేద్దాం: శతకబుంజి బాబు

**హుకుంపేట , జనవరి 24,ప్రభాతవార్త:**



మండలంలోని స్థానిక ఎన్నికలకు గెలుపుకై కార్యకర్తలు అందరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు అన్నారు. మండల కేంద్రంలోని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద కార్యకర్తలతో ముఖ్య నేతలు సమావేశం అయ్యారు. ముందుగా గ్రామ సమస్యలపై చర్చించి అభివృద్ధికై అందరూ కృషి చేయాలన్నారు. అలాగే కార్యకర్తలు అందరు సైనికుల పనిచేసి స్థానిక సర్పంచులు ఎన్నికలపై దృష్టి పెట్టాలని కార్యకర్తలను ఆయన సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే వారిపై పార్టీలోని మంచి భవిష్యత్తు ఉంటాదన్నారు. కార్యక్రమంలో హుకుంపేట మండల మాజీ మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు,క్లస్టర్ ఇంచార్జి కుడేలి నూకరాజు, క్లస్టర్ కో కన్వీనర్ పాడి సుమన్ అరకు పార్లమెంట్ టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు,గడుగుపల్లి సూపర్ సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య, మండల రైతు అధ్యక్షుడు మాతె అప్పలకొండ, ప్రధాన కార్యదర్శి వంతల కోటేశ్వరరావు,తడిగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణామూర్తి, యూనిట్ ఇంచార్జిలు సీదారి దేముడు,బోయిని చిన్నయ్య, బూత్ కన్వీనర్ బాకూరు కొండబాబు తదితరులు పాల్గొన్నారు

## చిన్న వయసు పెళ్లిళ్లు ఎన్నో అనర్థాలు

**హుకుంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



చిన్న వయసులో పెళ్లిళ్లు జరగడం వల్ల ఎన్నో అనర్థాలు వస్తాయని సి డి పి ఓ జి ,సువర్ణమ్మ తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా మనమందరం తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం చట్టరీత్యా నేరమని వివరించారు. బాల్యవివాహాలు చేసిన తల్లిదండ్రుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నతనంలో పెళ్లిళ్లు జరగడం వలన అనారోగ్యం గురికావడమే కాకుండా పిల్లలు ఎదుగుదల కూడా ఉండాదని , చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే తగు చర్యలు ఉంటాయని వివరించారు. బాల్య వివాహాల నివారణ కోసం గ్రామ గ్రామానికి అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తున్నామని అలాగే టోల్ ఫ్రీ నెంబర్లు ద్వారా ఎక్కడైనా బాల్య వివాలు జరిగినట్లయితే తమకు తెలుపాలని కోరారు. అదే కాకుండా ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల, కార్మికుల బకాయిలను చెల్లిస్తాం

- ఫ్యాక్టరీ ఆధునికరణకు కృషి చేస్తాం
- జనరల్ బాడీ నిర్వహించి అందరి అభిప్రాయాలతోనే నిర్ణయం తీసుకుంటాం

**చోడవరం, జనవరి 24, (ప్రభాతవార్త):**

గోవాడ ఫ్యాక్టరీ దగ్గర గత 23 రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షలను చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు కార్మిక సంఘాలు రైతు సంఘాలు అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు శిబిరం తరపున ఇచ్చిన వినతిపత్రాన్ని వారు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల బకాయిలు, రైతుల బకాయిలను ముఖ్యమంత్రి చంద్రబాబు తో, ఆర్థిక శాఖ మంత్రులతో చర్చించి నెల రోజుల్లోగా చెల్లించేందుకు, ఫ్యాక్టరీ ఆధునికీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి నిధులు తీసుకొస్తామని చెప్పారు. ఏ నిర్ణయం తీసుకున్న ఫ్యాక్టరీ సభ్య రైతులందరితో, రైతు సంఘాలు,కార్మిక సంఘాలు, అఖిల పక్ష పార్టీలతో "జనరల్ బాడీ సమావేశం"నిర్వహించి, అందరి ఆమోదంతో నిర్ణయం తీసుకుంటామని, హామీ ఇచ్చారు. ఎంపీ సీఎం రమేష్ తో కలిసి సంయుక్తంగా ఈ హామీలు నెరవేర్చేందుకు ముందుకు వెళ్తామని తెలియపరిచారు.ఈ సందర్భంగా రైతు




సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులైన రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే లు శిబిరం వద్దకు వచ్చి ఉద్యమంలో ఉన్న రైతులకు, కార్మికులకు అందరికీ ఇచ్చిన హామీలను, నిలబెట్టుకోకపోతే కొద్దిరోజుల్లోనే తదుపరి కార్యాచరణ తీసుకుంటామని స్పష్టం చేశారు. హామీలు నిలబెట్టుకోకపోతే రైతులను కార్మికులను ఐక్యంగా కూడగట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యేల మాటలకు విలువిచ్చే ప్రస్తుతానికి ఈ నిరసన దీక్షలకు తాత్కాలికంగా విరామం తెలుపుతున్నామన్నారు. హామీలు నెరవేర్చకపోతే తదుపరి కార్యాచరణను రూపొందించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామనాయుడు, రాయి సూరిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేచలపు కాసుబాబు, సిపిఎం మండల కార్యదర్శి ఎర్రి నాయుడు, రైతు సంఘం సీనియర్ నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, గండి నాయన బాబు, నవ యువ సమాఖ్య జిల్లా కన్వీనర్ నందారపు భాస్కరరావు, వైసిపి నాయకులు తనకల జగన్, శానాపతి సత్యారావు, కాంగ్రెస్ నాయకులు పడాల కొండలరావు, కామిరెడ్డి పాత్రునాయుడు, రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కిల్లి దేముడు, పైలి రమేష్, ఏడువాక రాజు, కార్మికులు పొట్నూరి అప్పలరాజు, వీ నూకరాజు,వేగి రామకృష్ణ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, ప్రభాతవార్త**



గ్రామ సచివాలయ శాఖ జిల్లా నోడల్ అధికారి పి. యస్. కుమార్ అధ్యక్షతన శనివారం పాడేరు మండలంలోని కిండంగి గ్రామంలో స్వచ్ఛంధ్ర స్వర్ణంధ్రా కార్యక్రమంలో పాల్గొని, స్వచ్ఛ రథాలను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం కిండంగిలో ఆధునీకరించిన చెత్త నుండి సంపద కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, పరిసరాలు కూడాపరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. జిల్లాలో ప్రతీ మండలంలో కనీసం ఒక గ్రామ పంచాయతీలో సంపూర్ణ పారిశుద్ధ్యము సాధించి , ఆదర్శ గ్రామంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు రోగాల బారిన పడకుండా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, నిర్మించుకున్న వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామాలుగా నిర్వహించుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో ఇంటింటికీ 100 శాతం చెత్త సేకరణ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు ప్లాస్టిక్, ఈవేస్ట్ సేకరణ కోసం ప్రతీ మండలానికి ఒక స్వచ్ఛ రథం ఏర్పాటు అన్నారు. కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు, డిపిఒ చంద్రశేఖర్, యం.పి.డి.ఒ తేజా రతన్, వివిధ మండలాల డిప్యూటీ యం.పి.డి.ఒ లు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా గ్రామాల పరిశుభ్రత లక్ష్యం

**ఎస్ రాయవరం జనవరి 24 ప్రభాతవార్త**




శనివారం పలు పంచాయతీలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుధ్య నిర్వహణపై మండల కేంద్రమైన ఎస్ రాయవరం సర్వసిద్ధి. సైతారు పేట జే వి పాలెం గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు వీధిలో తిరిగి చెత్తను సేకరించి ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రంగా ఉంచాలని. ప్రతి గ్రామంలో గ్రామ ప్రజలు నీటి నిల్వాలు ఉంచరాదని. మురికి కాలువ లో చెత్తలు వేయరాదని అలా అయినప్పుడు గ్రామాలు పరిశుభ్రతో ఉంటే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శిలు రమేష్ బాబు.రామలక్ష్మి.కృష్ణ. సురేష్ కుమార్.శ్రీను. సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల అభివృద్దే జాతి అభివృద్ధి

**(రాంబిల్లి జనవరి 24 ప్రభాతవార్త)**



మండలంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో శనివారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి2 వి. సూర్యనారాయణ మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైద్యాధికారి సిహెచ్. దీపిక మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలని, మన రాష్ట్రాన్ని బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్ గా నిలిపేందుకు బాల్యవివాహాలు కట్టడి చేయటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, అనంతరం ఆడపిల్లలను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అని నినాదాలతో ర్యాలీ నిర్వహించి బాల్యవివాహాలు అరికడదామంటూ ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని జి. ప్రమీల, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎస్. వి. ఎస్ రాణి, ఉపాధ్యాయనిలు, వైద్య సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బి.ఎస్.ఎన్.ఎల్ సెల్ టవర్ ఏర్పాటు.. హామీని నిలబెట్టుకున్న హోం మంత్రి

**(అడ్డు రోడ్డు ,ప్రభాతవార్త)**



ఇటీవల పాయకరావుపేట నియోజకవర్గం,గొట్టివాడ పంచాయతీ పరిధిలోని అణుకు గిరిజన గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర హోం మంత్రి అనిత, గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అతి తక్కువ సమయంలోనే నెరవేర్చుకున్నారు. 4 జి సాచురేషన్ ప్రాజెక్ట్ కింద అణుకు గ్రామానికి ఒక బి.ఎస్.ఎన్.ఎల్ 4 జి సెల్ టవర్‌ను బిఎస్ఎన్ఎల్ కేటాయించింది. ఈ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కోటవురట్ల తహశీల్దార్ ఇప్పటికే కేటాయించారు. న్యూఢిల్లీలోని బి.ఎస్.ఎన్.ఎల్ కార్పొరేట్ కార్యాలయం ద్వారా పనుల నిర్వహణకు సంబంధించిన వెండర్ ఖరారు అయిన వెంటనే టవర్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే ఎయిర్టెల్ టవర్ కూడా ఈ ప్రాంతంలో అందుబాటులోకి రానుంది.సెల్ నెట్‌వర్క్ సమస్యతో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న దార్లపూడి నుండి గొట్టివాడ సమీప గ్రామాల ప్రజలు మరియు అణుకు గ్రామ గిరిజనులు, తమ సమస్యను పరిష్కరించిన హోం మంత్రి అనిత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెల్ టవర్లు ఏర్పాటుతో సమాచార, కమ్యూనికేషన్ సౌకర్యాలు మెరుగుపడతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అణుకులో ఇంటింటికి త్రాగునీటి కొళాయి ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అందులో భాగంగా కొళాయి పనులు కూడా ప్రారంభమయ్యాయి.

## రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలి

: వ్యవసాయ అధికారి "ఉమా ప్రసాద్"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



రైతులు ప్రతీ ఒక్కరు వాళ్ళ పండించిన పంట నమోదు ను ఈ పంట లో నమోదు ఆయా ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ శనివారం తెలిపారు, రైతులకు వివిధ వ్యవసాయ పథకాలు అందాలి అంటే తప్పని సరిగా ఈ పంట నమోదు తప్పని సరిమండలం లో వివిధ ఉత్పాదకాలు, ఎరువులు ప్రణాళిక కోసం కూడా మనకి ఈ పంట నమోదు ఉపయోగ పడుతుంది అని చెప్పారు. మండలం లో సుమారు పి ఎం కిసాన్ లబ్ధి పొందాడానికి ఏపీ ఎఫ్ ఆర్ లో 2294 రైతులు ఇంకా నమోదు కావలసి ఉందన్నారు. రైతులకు నమోదు చేసుకోవాలని కోరుతూ ,ఆయా ఆర్ ఎస్ కె సిబ్బంది కి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించవలసినది గా ఆదేశాలు జారీ చేశారు.

## రాష్ట్ర గవర్నర్ విందుకు రాంబిల్లి ప్రధానోపాధ్యాయుడికి ఆహ్వానం

**(రాంబిల్లి జనవరి 24 ప్రభాతవార్త)**



రాంబిల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కి గవర్నర్ విందు కి ఆహ్వానం లభించింది, భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చే విందుకు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ ఖగేశ్వరరావుకు ఆహ్వానం అందింది, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్ జి సి) కార్యక్రమంలో ఖగేశ్వరరావు పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 228 ఉన్నత పాఠశాలల్లో పచ్చదనం కొరకు ఆయన 9100 మొక్కలను నాటించారు, నీటి సంరక్షణ, మొక్కలు పెంపకం పై విద్యార్థులను చైతన్యం చేశారు, జిల్లాలో ఉన్న మొత్తం ఉన్నత పాఠశాలల నుంచి ఈయన ఒక్కరికే గవర్నర్ ఇచ్చే విందుకు లోక్ భవన్ నుంచి ఆహ్వానం రావడం చాలా ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు అన్నారు, ఈ సందర్భంగా ప్రతి నెల మూడవ శనివారం జరుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పలువురు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఖగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు,ఈ సమావేశానికి హాజరైన విద్యాశాఖఅధికారి2 వి. సూర్యనారాయణ కూడా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...

**ఎలమంచిలి ,జనవరి 24, ప్రభాతవార్త:**



జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద కారు టైరు పేలడంతో డివైడర్ను ఢీకొని పల్టీ కొట్టడంతో ఒకరు మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం అనకాపల్లి నుండి పాయకరావుపేట వెళ్తున్న కారు కొక్కిరాపల్లి జంక్షన్ వద్దకు వచ్చేసరికి కారు టైరు పేలడంతో తుని నుండి అనకాపల్లి వెళ్ళు రహదారిపైకి పల్టీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒకరు ఎస్ కె మేరా బి మృతి చెందినట్లు మిగతా నలుగురు తీవ్ర గాయాలు అవ్వడంతో అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. మృతురాలు అక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

## కోరాడను అభినందించిన పలువురు నాయకులు.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా అనకాపల్లి జిల్లా తరఫున ఎంపికైన సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న నక్కపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు ఘనంగా అభినందించారు. ఉమ్మడి విశాఖ జిల్లా కలుపుకొని నాలుగో సారి కూడా కమిటీలో అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, పాత్రికేయులు సమస్యలపై నిబద్ధతతో పనిచేసే చంద్రరావు లాంటి వ్యక్తికి ఇటువంటి అవకాశం దొరకడం మండలానికి శుభపరిణామని రాష్ట్ర వైకాపా కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు అన్నారు. ఆయనతోపాటు మండలానికి చెందిన నాయకులు సూరకాసుల గోవిందు, వీసం రాజు, ఏల్లేటి సత్యనారాయణ, గంట తిరుపతిరావు, సాదిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి హరిబాబు, తల్లా భార్గవ్, గొడుగుల బంగారాజు, అల్లాడ కొండబాబు, ముద్ద శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోకివాడ లోవాంబిక తీర్థం

**(రాంబిల్లి జనవరి 24 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం గోకివాడలో శనివారం లోవాంబికా తీర్థ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, సర్పంచి నీరుకొండ శారద, దిమిలి పిఏసిఎస్ అధ్యక్షులు పొట్నూరి. శివశంకర్, ఉమ్మడి జిల్లా పూర్వపు ఏపీటిఎఫ్ అధ్యక్షులు ఎన్. వి సూర్యనారాయణ అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు, తెల్లవారుజాము నుండి మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు, ఉత్సవాల సందర్భంగా కోలాటాలు, మూలజంప కళాకారులు ప్రదర్శించిన చెట్టు భజన అందర్నీ ఆకట్టుకున్నాయి, తీర్థం సందర్భంగా ఎటువంటి కోడిపందాలు, గుండాటలు, జూదాలు జరగకుండా స్థానిక సీఐ సీహెచ్. నర్సింగరావు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాలికలపై హింస అరికట్టే విధంగా అందరూ కృషి చేయాలి

**ఎలమంచిలి, జనవరి 24, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని కుక్కరాపల్లి గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ పిఓ ఇందిరాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా దేవి మాట్లాడుతూ బాలికల హక్కులపై అవగాహన కల్పించాలి బాలికలపై జరుగుతున్న వివక్షతను తగ్గించడం బాలికలు కూడా బాలురుతో సమానంగా విద్యా ఆరోగ్యం అవకాశాలు పొందాలని బాల్య వివాహాలు, బాలికలపై హింస సమస్యలపై అరికట్టే విధంగా అందరూ కృషి చేయాలని అన్నారు. పై విషయాలపై బాలికలకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ , పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ఈవో పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీ.. మానవహారం

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో పి. హెచ్. సి వైద్యాధికారిణి డా. పావని ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ర్యాలీని నిర్వహించారు. అనంతరం మూడు రోడ్లు కూడలి వద్ద మానవహారాన్ని చేశారు. బేటీ బచావో.. బేటీ పడావో అని నినాదాలు చేశారు. ఈసందర్బంగా డా. పావని మాట్లాడుతూ ఆడబిడ్డ ఇంటికి వెలుగు అని అన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని వెల్లడించారు. ఆడపిల్లలను చదివించాలన్నారు. సోమరాజు రెడ్డి, హెచ్. వి. లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ, ఎంపి హెచ్. ఇ. ఓ. గొడుగు నాగవాసు, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, కొన్ల రాజబాబు, యం. ఎల్. హెచ్. పి. లు, ఆశలు, ఏ ఎన్ యం లు పాల్గొన్నారు

## నేడు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం

**పాడేరు,జనవరి24, ప్రభాతవార్త**



సంక్రాంతి పురస్కరించుకుని ప్రతీ ఏడాది పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా ఈ నెల 25 వ తేదీన ఆదివారం అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం,అలాగే అంబేద్కర్ జంక్షన్ నుంచి అమ్మవారి ఆలయం వరకు ప్రత్యేక విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు.తీర్థ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి అమ్మవారిపేరిట ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించనున్నారు.సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహం పల్లకీ ఊరేగింపు కార్యక్రమం,సాయంత్రం ఓపెన్ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేసేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లను సిద్ధం చేసింది.

## అటవీ శాఖ ఉద్యోగి అకాల మరణం తీరని లోటు: ఎమ్మెల్యే శిరీషాదేవి

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త**



అటవీ శాఖలో ఉద్యోగం చేస్తున్న రెడ్డి విజయ దుర్గ ఉద్యోగి అకాల మరణం చాలా బాధాకరమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి సంతాపం వ్యక్తం చేశారు. రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామానికి చెందిన అటవీ శాఖ ఉద్యోగి శుక్రవారం మృతి చెందారు. శనివారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించి తీవ్ర సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే ఈ విధంగా మరణించడం ఎంతో దురదృష్టకరమని అన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొంగర సావిత్రి, స్థానికులు పాల్గొన్నారు.

## గంజాయి నిందితులకు రిమాండ్.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు సీఐ జూ రెడ్డి మురళికి వచ్చిన సమాచారం మేరకు ఆయన ఆధ్వర్యంలో నక్కపల్లి ఎస్సై సన్నిబాబు సిబ్బంది కలసి శుక్రవారం సాయంత్రం వేంపాడు జంక్షన్ వద్ద నిఘా పెంచారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ కు చెందిన బోయింపల్లి చంద్రశేఖర్ ,మామిడాల ప్రవీణ్ కుమార్ ఇరువురు కలసి కేజీ బరువు ఉన్న హాషిష్ ఆయిల్ ( గంజాయిని ప్రాసెసింగ్ చేయగా గంజాయి నుంచి వచ్చిన లిక్విడ్ ) సరఫరా చేస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ఆ సమయంలో వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్స్ ను స్వాధీనపరచుకొని పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించారు. ఈ మేరకు సిఐ కేసు నమోదు చేసి ఇరువురు నిందితులను శనివారం ఎలమంచిలి ఏజెఎఫ్ సీఎం కోర్టులో హాజరు పరచగా ఇరువురు వ్యక్తులను రిమాండ్ కు తరలించారు. ఎస్సై సాహిబ్ అంజుమ్ ,హోంగార్డ్ కిరణ్ లు ఉన్నారు.

## ఆయుర్వేదిక ఆసుపత్రికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



మండలంలోని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రికి దాతలు సహకారంతో అదనపు సదుపాయాలను కల్పిస్తామని గ్రామ పెద్దలు అయినంపూడి మణిరాజు, అయినంపూడి పేర్రాజు (బాబు) చెప్పారు. ఆస్పత్రి వద్ద పంచకర్మ షెడ్డు, యోగా షెడ్ నిర్మిస్తామని వారు చెప్పారు. శుక్రవారం ప్రముఖ సిద్దాంతి శ్రీపాద సత్యదేవ శర్మ నేతృత్వంలో పరిశీలన చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుండడంతో వారికి ఆరోగ్యంతో పాటు, పంచకర్మ సేవలు కూడా అందించాల్సిన అవసరం వుందన్నారు. వారి వెంట ఆయుష్ వైద్యాధికారి కె.రఘు, ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయ బాలిక దినోత్సవం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబద్కర్ గురుకుల పాఠశాలలో పలు కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. ఐసిడిఎస్ పిఓ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలికలు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో మహిళ ఎస్సై సాహిబా అంజుమ్ మాట్లాడుతూ బాలికలు ఒక స్థాయికి వచ్చేటప్పుడు ప్రధానంగా చట్టాల కోసం తెలుసుకోవాలని అలా తెలుసుకున్నప్పుడు మనం ఎటువంటి ఇబ్బందులకు గురికావడానికి అవకాశం ఉండదని చెప్పారు .బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలకు ప్రోత్సహించే వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ,చట్టానికి విరుద్ధమని చెప్పాలని, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో బాల్య వివాహాలపై పలు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో చైతన్య మాట్లాడుతూ బాలికలు వారి హక్కుల సాధనకు ఎప్పుడు కృషి చేయాలని, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, టిడిపి నాయకులు కులం దాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, మీగడ సత్యనారాయణమూర్తి, కొలుకులూరి సురేష్ వర్మ, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, కూటమి నాయకులు పోలినాటి నానాజీ ,వెలగా సుధాకర్, ప్రిన్సిపల్ ఉషారాణి సూపర్వైజర్లు సత్యవతి, పలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మళ్లీ పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ధరలు..

# రియల్ ఎస్టేట్ రంగంపై పెను ప్రభావం.!

**(నక్కపల్లి/ అడ్డు రోడ్డు/ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ముందుకొచ్చి భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచుతున్న నేపథ్యంలో అటు ప్రజల పైన, ఇటు రియల్ ఎస్టేట్ రంగం పైన పెను భారంగా మారనుంది. గత సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తారీఖున మార్కెట్ విలువలు పెంపు జరగగా మరలా ఈ సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీమార్కెట్ విలువలు పెంపునకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిన విషయం తెలిసినదే.! ఇప్పటికే పలు సమాచార మాధ్యమాల్లో మార్కెట్ విలువలు పెంచుతున్నట్లుగా ప్రకటించారు. మార్కెట్ విలువలు ప్రభావం వినియోగదారులకు భారంగా మారనుండగా, ఇప్పటికే స్థిరాస్తి వ్యాపారం కుంటుపడింది. పలువురు అంచనాల ప్రకారం మార్కెట్ విలువలు అధికంగా పెరిగినట్లయితే, స్థిరాస్తి వ్యాపారంపై ప్రభావం చూపునున్నట్లుగా భావిస్తున్నారు. నక్కపల్లి రూరల్ కార్యాలయం కావడంతో, మారిన మార్కెట్ ధరలతో సామాన్యులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ఇప్పటికే ఇబ్బందికరంగా మారగా, మరింత పెరిగితే రిజిస్ట్రేషన్ సంఖ్య కూడా తగ్గిపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మార్కెట్ ధరల 20,30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కొన్నిచోట్ల 100 పెంచగా కొన్నిచోట్ల 50 పెంచారు. మారుమూల ప్రాంతాలైన ధోని వానిలక్ష్మీపురం, గునిపూడి ధరలను పరిశీలిస్తే, 2024 కు ముందు ఎక్కడ రూమ్ రేటు




3,30,000, నాలుగు లక్షల ఇరవై వేలు ఉండగా 15 లక్షలకు, 12 లక్షలకు పెంపు చేశారు. మరలా ఇప్పుడు స్టీల్ ప్లాంట్ కు మండలంలోని కొన్ని ప్రాంతాల భూములను భూసేకరణ చేస్తుండగా మరింత పెంచే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మండలంలో గుల్లిపాడు గ్రామంలో గతంలో ఏడు లక్షల 65000 ఉండగా, 2024లో 12 లక్షలు చేశారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గ్రామాల యొక్క భూముల ధరలు అత్యధికంగా పెంచి ఉన్నారు. ఇప్పుడు మరలా పెంచినట్లయితే సామాన్యుడికి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చాలా భారంగా మారనున్నది. మరో ప్రక్క గృహ సంబంధమైన మార్కెట్ ధరలు కూడా పెంపు అనివార్యంగా కనిపిస్తున్నది అని చెప్పడంలో సందేహం ఏమీ లేదు. ఇప్పటివరకు ఆర్‌సిసి చదరపు అడుగు విలువ 1490 రూపాయలు ఉండగా, దానిని 1580 రూపాయలకు పెంచనున్నట్లు, రేకుల ఇల్లు, పెంకుటిల్లు ధర 740 ఉండగా, 790 రూపాయలకు పెంచునున్నట్లు సమాచారం. ఏది ఏమైనా పెరుగుతున్న మార్కెట్ ధరల వల్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవడం సామాన్యులు అందుబాటులో ఉండదని పలువురు వాపోతున్నారు. వాస్తవ విలువలకు మించి మార్కెట్ ధరలు కొన్నిచోట్ల అధికంగానూ కొన్ని చోట్ల సమాంతరంగానూ, వ్యత్యాసం ఉండటం వల్ల ఇబ్బందికరం గానే ఉంటుందని అంటున్నారు.మార్కెట్ ధరలు అధికంగా పెంచడం వలన రిజిస్ట్రేషన్కు భారంగా మారిందని చాలామంది రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, కొన్నిచోట్ల వాస్తవ ధరలను కూడా దృష్టిలో పెట్టుకుని మార్కెట్ ధరలు పెంచితే మంచిదని లేదంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేల్ అయిపోతుం దని మరొక్కసారి అధికారుల ఆలోచించాలని పాయకరావుపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చిక్కాల శ్రీనివాసరావు కోరారు. కొద్ది రోజుల్లో భూముల రిజిస్ట్రేషన్ సంబంధించి మార్కెట్ ధరల పెంపు ఖాయమని, ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడం తో, సంబంధిత రికార్డులు తయారీలో ఉన్నామని, ఏ శాతం మార్కెట్ విలువలు పెంపనేది ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ఉంటుందని సబ్ రిజిస్టర్ చెన్నా నరసింహమూర్తి ప్రభాతవార్తకు తెలిపారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే.. ప్రధాన లక్ష్యం. ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి, జనవరి 24 ప్రభాతవార్త



ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యముగా అధికారులు పాలకులు పనిచేయాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత అభివృద్ధితోపాటు సామాజిక అభివృద్ధికి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైస్ సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, తాసిల్దార్ ధర్మరాజు, ఎంపీడీవో ఐ సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, కే త్రిమూర్తుల రాజు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, అలజంగి ఎంపీటీసీ సేనపతి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి సబ్బి సత్యనారాయణ, మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా, ఆర్తి సాహు, చీపురుపల్లి గరివిడి మేరకముడిదాం మండలాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### చీపురుపల్లిలో చోరీ... తులం బంగారం. 50 వేల రూపాయల నగదు అపహరణ..

చీపురుపల్లి, జనవరి 24, ప్రభాతవార్త..

చీపురుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకుని గల ఆంజనేయపురం ప్రాంతంలో ఆంజనేయ స్వామి గుడి వెనకాల గల నివాసంలో చోరీ జరిగింది. స్థానిక పోలీసుల సమాచారం మేరకు డి వెంకటలక్ష్మి అనే మహిళ గరివిడి ప్రాంతంలోని విక్టరీ బజార్ వద్ద పళ్ళ వ్యాపారం జరుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆంజనేయ పురం ప్రాంతంలోని నివాసం ఉంటూ ఈనెల 23న యధావిధిగా ఉదయం ఇంటికి తాళాలు వేసి వ్యాపార నిమిత్తం బయటకు వెళ్లింది, సాయంత్రం ఇంటికి చేరుకునే సమయానికి ఇంటి వెనుక భాగం నుండి చొరబడిన దొంగలు తన ఇంటిలో గల బీరువాని తెరిచి అందులో గల బంగారం అర తులం చెవి దిద్దులు, అరు తులం ఎత్తుగులుసులతో పాటు 50 వేల రూపాయల నగదును అపహరించుకుపోయారని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి శనివారం నాడు విజయనగరం నుండి క్లూస్ బృందానికి కూడా రప్పించి విచారణ ప్రారంభించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు.

### బాల్య వివాహాలకు సహకరిస్తే చట్టరీత్య చర్యలు

#### బాల్యవివాహాలకు స్వస్తి పలకండి.. స్పెషల్ ఆఫీసర్ రాధాకృష్ణ

పాచిపెంట, జనవరి 24 ప్రభాతవార్త



బాలికలు వయోపరిమితి నిండకుండా బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరు దృష్టిసారించి బాల్య వివాహాలకు స్వస్తి పలికే విధంగా బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ యదవపలికారు. జనవరి 24న (శనివారం దేశం అంతట) బాలికాదినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలో పాంచాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో బివిజె పాత్రో ఐ సి డి ఎస్ పి ఓ అనంతలక్ష్మి హై స్కూల్ హెచ్ఎం టీచర్స్, సచివాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఐ సి డి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంవత్సరశీ థీమ్ “”బాలికల ఉజ్వల భవిష్యత్ కోసం – సాధికారత కల్పించి శక్తివంతులుగా చెయ్యడం””ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

### బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు సిఐటియు పూర్తిమద్దతు

పాచిపెంట జనవరి 24 ప్రభాత వార్త

ఈనెల 27న బ్యాంకు ఉద్యోగులు తమ న్యాయపరమైన కోరికలను ప్రభుత్వం నిరాకరించినందుకు నిరసనగా సమ్మె చేస్తున్న బ్యాంకు ఉద్యోగులకు సిఐటియు పూర్తి మద్దతు ఇస్తుందని సిఐటియు మండల నాయకులు కోరాడఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాచిపెంట మండల కేంద్రంలో సిఐటియు నాయకులు పత్రికా విలేకరులతో ఆయనమాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు చేస్తున్నటువంటి న్యాయమైన సమ్మెకు ప్రజలంతా మద్దతు తెలపాలని వారానికి ఐదు రోజులు పని అమలు చేయాలని కోరుతున్న న్యాయ మైన కోరికను బ్యాంకు ఉద్యోగులకు హక్కు కల్పించాలని అన్నారు. రిజర్వు బ్యాంకు ఎల్ఐసి జిఐసి ఇతర ఫైనాన్స్ సంస్థలతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారానికి ఐదు రోజులు పని ఎప్పటినుంచో ఉన్నప్ప టికీ బ్యాంకు ఉద్యోగులకు ఎప్పటి వరకు అమలు చేయకపోవడానికి సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోర్డులకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఉద్యోగ సంఘాలు ఫెర్రేసన్లు ఫిబ్రవరి 12న చేస్తున్నటువంటి సమ్మెలో కార్మిక ఉద్యోగుల తో పాటు బ్యాంకు ఉద్యోగులు అధికారులు ఐక్యవేదిక నాయకులు పాల్గొనాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ను సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండ బ్యాంకు ఉద్యోగులకి అన్యాయం చేస్తున్నారన్న అన్నారు.

### అనుమతులు లేకుండా అధికారులను ధిక్కరించి సంత జరుపుతున్న నిర్వాహకులు

దత్తిరాజేరు జనవరి 24 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం పంచాయతీ పరిధిలో ఉన్న వారపు సంత 2024.2025 సంవత్సరం గాను మార్చి నెలతో సంత లైసెన్స్ రెన్యువల్ పూర్తయి 10 నెలలు దాటినా ఇంతవరకు సంత యాజమాన్యంరెన్యువల్ చేయని కారణంగా సంతను నిలుపుదల చేస్తామని పంచాయతీ కార్యదర్శి ఆదేశాలు జారీ చేసిన సంత నిర్వాహకులు అధికారులను దిక్కరించి సంతలో పశువులు కోళ్లు గొర్రెలు మేకలు కాయగూరలుఅమ్మకాలు కొనుగోలును యధావిధిగా చేపట్టారుగ్రామపంచాయతీకి సంత రికార్డులు సమర్పించడం లేదని పంచాయతీ యొక్క రూల్స్ ను పాటించడం లేనందున సంత నిలుపుదల చేస్తామన్నారు అనుమతులకు వ్యతిరేకంగా నిర్వాహకులు సంత నిర్వహిస్తే యాజమాన్యంపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

### సమస్యలు పరిష్కరించి త్వరగా రిపోర్ట్ చేయండి : జిల్లా కలక్టర్

సాలూరు జనవరి 24 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో పాలకవర్గం అలాగే అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి దృష్టికి సిపిఎం నాయకులు తీసుకువెళ్లా రు.ఈ మేరకు శనివారం ఎండిఓ కార్యాలయంలో కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక గ్రీవెన్స్ (పీజీఆర్ఎస్) నిర్వహించగా ప్రధాన సమస్యలు వివరించారు.ఏళ్ళు తరబడి ప్రభుత్వ ఐటిఐ ఇంకా లైబ్రరీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు.అలాగే పట్టణంలో రైతుబజార్ ప్రభుత్వ ధనంతో నిర్మాణం జరిగినా వాడుకులోకి తేలేదని వివరించారు. ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరించాలని అలాగే త్వరగా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో నీలకంఠ,ఎంపీడీవో పార్వతి,అధికారులు సిబ్బంది సిపిఎం నాయకులు ఎన్.వై. నాయుడు,ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### పశువైద్య కళాశాలలో కవిత్వం కోసం సదస్సు.. పెద్దసంఖ్యలో హాజరైన సాహితీవేత్తలు, విద్యార్థులు

గరివిడి జనవరి,24 ప్రభాత వార్త

గరివిడి పశువైద్య కళాశాలలో హోరు ప్రచురణల సంస్థ ఆధ్వర్యంలో కవిత్వం కోసం అనే అంశం పై పశు వైద్య విద్యార్థుల తో ప్రత్యేక సదస్సు శనివారం నిర్వహించారు. సదస్సులో ఔత్సాహిక విద్యార్థులు, పలువురు సాహితీవేత్తలు కవిత్వం పై నాలుగు గంటలు పాటు నిర్విరామంగా సంభాషించారు. సాహిత్యం పై అనేక అంశాలు వివరించారు. సాహిత్యరంగంలో ప్రావీణ్యత సాధించిన 12 మంది విద్యార్థులకు సాహిత్య రచనలు బహూకరించి, కండువాలతో సత్కరించారు. యూనియన్ బ్యాంక్ ఏ జి ఎం శ్రీరాం పుష్పాల,తాడేపల్లి గూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు సుంకర గోపాల్, సాహితీవేత్త చీకటి దివాకర్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను,కళాశాల ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ బి.దీప్తి,డాక్టర్ మూల రవి కుమార్, విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ అంబేద్కర్,డాక్టర్ గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా 200 మంది విద్యార్థులు పాల్గొని తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. సదస్సు నిర్వహించడంపట్ల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను కి పశువైద్య విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రంథాలయ శాఖ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన ఇంచార్జ్..

శృంగవరపుకోట,జనవరి24,ప్రభాతవార్త..



ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయం చైర్మన్ వన్నెం రెడ్డి సతీష్ కు ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్య నారాయణ శుభాకాంక్షలు తెలిపారు.విశాఖలోని గ్రంథాలయం భవనంలో జరిగిన రెడ్డి సతీష్ ప్రమాణస్వీకారంలో వబ్బిన పాల్గొన్నారు.రెడ్డి సతీష్ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని అంతేకాకుండా జనసేన పార్టీ రాష్ట్ర బూత్ కమిటీల అధ్యక్షులుగా పనిచేశారని వబ్బిన తెలిపారు.అందువలన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సతీష్ సేవలను దృష్టిలో ఉంచుకుని ఆయనకు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గా నియమించారని ఆయన తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రెడ్ క్రాస్ సొసైటీలో జీవితకాల సభ్యురాలుగా ఎమ్మెల్యే..

శృంగవరపుకోట,జనవరి24,ప్రభాతవార్త..

రెడ్ క్రాస్ సొసైటీలో జీవితకాల సభ్యురాలుగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నియమితులయ్యారు. ఇటీవల కోళ్ల సొసైటీలో సభ్యులుగా చేరారు.అయితే ఇక నుంచి సొసైటీలో ఆమె జీవితకాల సభ్యురాలుగా నియమితులయ్యారు.ఈమేరకు రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.కోట బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ పి.వరలక్ష్మీ,జిల్లా కమిటీ మెంబర్ డి.సూర్యారావు,బ్రాంచ్ కార్యదర్శి కొండలరావులు శనివారం లకవరపుకోటలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెను కలిసి రెడ్ క్రాస్ సంస్థ జారీ చేసిన లైఫ్ మెంబర్ ఐడీ కార్డును అందజేశారు. రెడ్ క్రాస్ అందిస్తున్న సేవల్లో ఇక పూర్తి స్థాయిలో భాగస్వాములు అవుతానని సంస్థలో ఎక్కువ మంది సభ్యులను చేర్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోళ్ల హమీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు,డాక్టర్ కోళ్ల మౌనిక, దుర్గాప్రసాద్,సీహెచ్ శ్రీనువాసరావు, విజయ్ పాల్గొన్నారు.

### ప్రతి 10 సంఘాలకు ఒక ఈనారి ఏర్పాటు చేయాలి.. ఏపీఎం అప్పలనాయుడు..

చీపురుపల్లి జనవరి 24 ప్రభాతవార్త..



చీపురుపల్లి మండలంలోని మహిళా సమైక్య ఆధ్వర్యంలో నడుస్తున్న సంఘాలకు ఈనారి ఏర్పాట్లు అవసరమని చీపురుపల్లి సమైక్య ఏపీఎంఎన్ అప్పలనాయుడు అన్నారు. చీపురుపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయం , 4 వ రోజు ఈ-నారి లకు , సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఏపీఎం. అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో. ఈనారీ లు నిర్వహించవలసిన విధులు , సీఆర్పీలు నిర్వర్తించాల్సిన విధులు గురించి ఆయన వివరించారు. ప్రతి 10 సంఘాలకు ఒక ఈ-నారీను ఏర్పాటుచేయడం, అలాగే 25 సంఘాల కంటే ఎక్కువగా ఉన్న గ్రామ సంఘంలో ఈ-నారీ తో పాటుగా ఇద్దరు సిఆర్పి లు కూడా ఏర్పాటు చేసి ఆయా సంఘాలకు సంస్థాగతనిర్మాణం, బ్యాంకు లింకేజీ పై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా, ఆరోగ్యం, పోషణ, జీవనోపాధుల ద్వారా ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పై శిక్షణ తీసుకున్న జాగ్రత్తలన్నీ పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సీసీలు, వివో ఏలు, ఈ – నారీ లు సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

### ఎం.వీ.జీ.ఆర్ కళాశాలలో స్త్రీ ఆరోగ్య అవగాహన వర్క్షాప్

విజయనగరం, జనవరి 24, ప్రభాతవార్త



ఎం.వీ.జీ.ఆర్ కళాశాల మహిళా సాధికారత సెల్ (డబ్ల్యు.ఈ.సి) ఆధ్వర్యంలో శనివారం మహిళల స్త్రీ జననేంద్రియ సమస్యలపై ఆరోగ్య అవగాహన అనే అంశంపై ఒక వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్షాప్కు రిసోర్స్ పర్సన్ గా విశాఖ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్ ప్రసూతి వైదురాలు డాక్టర్ రిధిమా మారుపూడి వ్యవహరించారు. కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, విద్యార్థులు తమ ఆరోగ్య సమస్యలను కళంకం లేకుండా బహిరంగంగా వ్యక్తీకరించాలని ప్రోత్సహించారు. సరైన ఋతుస్రావం, సన్నిహిత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. పి సి ఓ ఎస్ వంటి పరిస్థితుల గురించి, ఆరోగ్యంపై వాటి దీర్ఘకాలిక ప్రభావం గురించి, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామాలు చేయవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. ఎం.వీ.జీ.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి శేఖర్, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. ఎం. సారా కమలా కుమారి, వివిధ విభాగాల డబ్ల్యు.ఈ.సి కోఆర్డినేటర్లు, సిబ్బంది ఒ విద్యార్థులు పాల్గొన్నారు.

### క్రీడా పాఠశాల ఏర్పాటు చేయకపోతే మా భూములు మాకు ఇవ్వండి

కురుపాం, జనవరి 24ప్రభాతవార్త.



క్రీడా పాఠశాల నిర్మాణం కోసం ఇచ్చిన భూములు పాఠశాల నిర్మాణం చేపట్టకపోతే తమ భూములను తమకు తిరిగి ఇవ్వాలని రైతులు అన్నారు. శనివారం జిల్లా క్రీడల అధికారి శ్రీదర్ రావు కురుపాం నియోజకవర్గనీకి జియ్యమ్మవలస మండలం రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ బాలురు పాఠశాలలో వద్ద ఉన్న క్రీడా మైదానం భూములు ఇచ్చిన గిరిజన రైతులు ఆయనకు కలిసి తమ ఆందోళన వ్యక్తం చేశారు. మేము సాగు చేస్తున్న జీరాయితీ భూమిని క్రీడా పాఠశాల కోసం 20 సంవత్సరాలు క్రితం విరాళంగా ఇచ్చామనిన్నారు. అప్పటి నుండి నేటివరకు ఎలాంటి పనులు చేపట్టకపోవడం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాయామాపాద్యాలు ఎమ్ . వాసుదేవరావు ,గిరిజన అభ్యుదయ సంఘ అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్, దుక్క సీతారాం, రొబ్బ లోవరాజ్ రైతులు వాటక జగ్గారావు, తోటపల్లి కోటేశ్వరరావు,చక్రపాణి, ఇంత సీతమ్మ, తోటపల్లి గోపాలం, కొండగొర్రె చిన్నమ్మి, కోలక అమ్ముడమ్మా, మీనక గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి - ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు

రామభద్రపురం , జనవరి 24ప్రభాతవార్త

రామభద్రపురం మండలం చినమ్మ తల్లి గుడి దగ్గర వాహనం ఢీకొని యజ్జల గౌరీశంకర్ (65) అక్కడికక్కడ మృతి చెందాడు బొబ్బిలి, అలజంగి కీ చెందిన గౌరి శంకర్ శనివారం తెల్లవారు జామున గుడి దగ్గర నడుచుకొని వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు అక్కడ స్థానికులు చెప్పారు బాడీ ని పోస్టుమోర్టెమ్ నిమిత్తం బాడంగి మండల ప్రభుత్వ హిస్పిటల్ కీ తరలించారు ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

### మరుగుదొడ్లు వినియోగంతో ఆరోగ్యం పదిలం

గరివిడి జనవరి,24 ప్రభాతవార్త

మరుగుదొడ్లు వినియోగం తో ఆరోగ్యం పదిల పరుచుకోవాలని గరివిడి ఎంపిడిఓ ఎం.బాల సుబ్రహ్మణ్యం ,తహసీల్దార్ చింత బంగార్రాజు లు ప్రజానీకానికి సూచించారు. కొండపాలెం (గరివిడి)మేజర్ పంచాయతీ లో శనివారం స్వర్ణాంధ్ర---స్వచ్ఛఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు వినియోగం పై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో మరుగుదొడ్లు వినియోగం వలన కలిగే ప్రయోజనాలు ఎంపిడిఓ, తహశీల్దార్ లు గ్రామస్థులు కి వివరించారు. ప్రతీ ఒక్కరూ బహిరంగ మల మూత్ర విసర్జన కి దూరంగా ఉండాలని వారు పేర్కొన్నారు. మరుగుదొడ్లు వినియోగం ద్వారానే మెరుగైన ఆరోగ్యం ,మేలైన సమాజం ఆవిష్కృతమవు తుందని వారు స్పష్టంచేశారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పి.రామారావు, ఈ ఓ ఆర్ డి అండ్ పి ఆర్ ఎల్.పుష్పాంజలి, ఎస్.నాగమణి, ఈ ఓ వేణుగోపాల్,టిడిపి నాయకులు తూట శ్రీను, చీపురుపల్లి ఏ ఎం సి డైరెక్టర్ దొర, వార్డు సభ్యులు కిరణ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### జాకేరు లో నేడు,రేపు తీర్థ మహోత్సవాలు

వేపాడ,జనవరి,24 ప్రభాతవార్త

మండలంలోని జాకేరు గ్రామ ఇలవేల్పు దేవతలు శ్రీశ్రీశ్రీ పైడమ్మ ,చిన్నమ్మ పేరంటాళ్ళు, శ్రీ వీరాంజనేయ స్వామి 63వ తీర్థ మహోత్సవం ఆది, సోమవారాల్లో అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బుద్ధ అప్పలనాయుడు తెలిపారు . ఆదివారం ఉదయం 6గంటల నుంచి గ్రామంలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి అనుగ్రహం పొంది తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు. సోమవారం తీర్థ మహోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 2గంటల నుండి ఉత్తరాంధ్ర సంగిడి రాళ్ల పోటీలు ,. సాయంత్రం 4గంటల నుండి గుర్రాల పరుగు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రోజులపాటు రాత్రింబవళ్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### మహాశివరాత్రి జాతరకు పక్కా ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, జనవరి 24, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఫిబ్రవరి 15న జరగనున్న మహాశివరాత్రి జాతరను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎంఎల్ఏ లోకం నాగ మాధవి సూచించారు. మహాశివరాత్రి జాతర ముందస్తు ఏర్పాట్లపై రామతీర్థం దేవస్థానం వద్ద శనివారం సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవస్థానం ఈవో వై. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఎంఎల్ఏ లోకం నాగ మాధవి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా, మనోభావాలకు భంగం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహనాలతో రద్దీ సమస్యలు రాకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, క్యూ లైన్ లలో ఉన్న భక్తులకు తాగునీరు అందించాలని ఆమె సూచించారు. జాతరలో మద్యం అమ్మకాలు జరగకుండా ఎక్సైజ్ అధికారులు నిఘా ఉంచాలని ఆమె ఆదేశించారు.ఈవో శ్రీనివాసరావుతో పాటు తాసిల్దార్ కే శ్రీకాంత్, డిప్యూటీ ఎంపీడీవోలు శంకర్ జగన్నాథం, రవికుమార్, ఎక్సైజ్ ఏ ఈ ఎస్ దొర, ఎస్సై నాగేశ్వరరావు, భోగాపురం రూరల్ సీఐ జి రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్సై బి గణేష్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ జమ్ము వైకుంఠం నాయుడు, ఏ ఈ ప్రవీణ్ కుమార్, ఆర్ అండ్ బి జె ఈ నందకుమార్, అగ్నిమాపక అధికారి షేక్ మదీనా, విద్యుత్ శాఖ అధికారి రామరాజు, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, జనసేన నాయకులు చనమ ల్లు వెంకటరమణ, అంబల్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవిందరావు, పతివాడ గోవిందరావు, ఎం ఎం నాయుడు, ఎల్లంకి శ్రీహరి, నవుగట్ల పైడిరాజు, టిడిపి నాయకుడు కోటపాటి తిరుపతిరావు పాల్గొన్నారు.

### పోలమాంబ జాతర ఏర్పాట్ల పరిశీలన

మక్కువ జనవరి24 ప్రభాతవార్త:



రాష్ట్ర గిరిజన జాతర పోలమాంబ అమ్మవారి జాతర ఏర్పాట్లన రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇరువురు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు అన్ని పగడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లు, బారికేడ్లు పోలీస్ బందోబస్తు మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. వివిధ ఆలయ కార్యనిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ నారీలకు ముగిసిన శిక్షణ

నెల్లిమర్ల, జనవరి 24, ప్రభాతవార్త

స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ నారి, సి ఆర్ పి మహిళలకు గత నాలుగు రోజులుగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో వెలుగు మండల ఏపిఎం ఎస్ వి డి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతంలో పొదుపు సంఘాల మహిళలకు చేరేవిధంగా ఈ నారీ, సి ఆర్ పి మహిళలు కృషి చేయాలని సూచించారు. నరసింగరావు, సీసీలు అప్పలనాయుడు, శ్రీను, విజయలక్ష్మి, సూరీడమ్మ, ఈ నారి లు, సి ఆర్ పి లు, వివో ఏలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

### స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సక్సెస్ చేయాలి.. నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని

నెల్లిమర్ల, జనవరి 24 ప్రభాతవార్త




స్వర్ణంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమము 2026 విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమం పై నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయము నుండి బైరెడ్డి వీధి రామమందిరం చదును వరకు సచివాలయ కార్యదర్శులు, మెప్మా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని చైర్పర్సన్ సరోజినీ లాంఛనంగా ప్రారంభించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. చైర్ పర్సన్ బంగారు సరోజినీ , నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ సముద్రపు రామారావు , నగర పంచాయతీ కమిషనరు ఎస్. జనార్ధన రావు, వైస్ చైర్ పర్సన్ సముద్రపు రామారావు , నగర పంచాయతీ మేనేజర్ వి.శ్రీనివాస రావు, వార్డు కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కళ్యాణము సత్య నారాయణ , రాజకీయ పక్షాల నాయకులు లెంక అప్పలనాయుడు, గంటా సత్యనారాయణ, ఎం.ఎం నాయుడు , బైరెడ్డి కళ్యాణ్ , మెప్మా సి ఎం ఎం గేదల రాము ,సి ఓ నీలిమ నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల ఉదారత

బాడంగి, జనవరి 24 ప్రభాతవార్త



బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాడంగి మండల కేంద్రానికి చెందిన మరడాన ప్రసన్న ఈనెల 30నుండి ఫిబ్రవరి 2వరకు మహారాష్ట్ర నాగపూర్లో జరగనున్న అండర్ 19 బాలికల సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు మన రాష్ట్రం తరపున హాజరు కానున్న దృష్ట్యా ప్రసన్నకు రవాణా ఖర్చులకోసం పాఠశాల పిడిలు రాము,రత్నాకర్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది 5వేల రూపాయలు హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జాతీయ పోటీలలో రాణించి మన రాష్ట్రానికి,జిల్లాకు,బాడంగి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొని రావాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు,శ్రీనివాసరావు, రాము,రత్నాకర్ పాల్గొన్నారు.



### విద్యార్థుల కోలాటాన్ని ప్రశంసించిన కలెక్టర్

పార్వతీపురం, జనవరి 24, ప్రభాతవార్త :

విద్యార్థుల్లో దాగి ఉన్న కళాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి ప్రవేశపెట్టిన 'మన్యం డాన్స్' కార్యక్రమం నేడు ఉత్సాహంగా సాగింది. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రతీ మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం నృత్యాన్ని కలెక్టర్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. చిన్నారుల లయబద్ధమైన ప్రదర్శనను చూసి ముగ్ధులైన ఆయన, వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోను సత్యనారాయణ, గ్రామ పెద్దలు విక్రాంత్, ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి

బొండపల్లి జనవరి 24 ప్రభాతవార్త



పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని గిట్టుపల్లి సర్పంచ్ కె కృష్ణ అన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. పరిశుభ్రత పాటించడం లో గ్రామం ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు పల్లె లింగమూర్తి, గ్రామ నాయకులు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



### హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దును మంత్రి ప్రకటించాలి

మక్కువ జనవరి 24 ప్రభాతవార్త:

దుగ్గేరు పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ మార్కొండ పుట్టి గ్రామంలో దుగ్గేరు పంపుడు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్ పీడిక అసిరి అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. పంపుడ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ రాయల సుందర్రావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కు వ్యతిరేకంగా మనం అనేక చోట్ల పంచాయతీ స్థాయిలో సదస్సులు నిర్వహిస్తూ ఉంటే మనం తప్పుడు ప్రచారం చేస్తున్నామని కొందరు మాట్లాడుతున్నామన్నారు. తప్పుడు ప్రచారం చేసినట్లయితే మంత్రి సంధ్యారాణి ఈ ప్రాంతంలో ప్లవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయట్లేదని జీవో నెంబర్ 84 విడుదల చేయలేదని, మంత్రివర్గ తీర్మానం జరగలేదని బహిరంగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు వలన తరతరాలుగా ఈ కొండల్లో బతుకుతున్న పనసభద్ర, కొదమ పంచాయతీలో ఉండే అనేక గిరిజన గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందన్నారు.రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ ఈ విధంగా ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని పోగొట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దాం వలసలను అరికడదాం అనే ఆలోచనలను ప్రభుత్వాలు చేయడం లేదని కేవలం ప్రైవేట్ వ్యక్తులకు ఉపయోగపడే ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టులకు ఈ కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నదని అన్నారు. ఈ అనుమతులు ఇవ్వడం ఏజెన్సీలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను, పిసా చట్టం, అటవీ హక్కుల చట్టం ఉల్లంఘన అన్నారు.

### సాయంత్రం ఐదు దాటితే విధులు నిర్వహించము ..తాసిల్దార్ కు వినతి పత్రం బలిజిపేట వీఆర్వోలు

బలిజిపేట జనవరి 24 ప్రభాతవార్త



బలిజిపేట మండలంలో వివిధ గ్రామాల్లో పని చేస్తున్నటువంటి గ్రామ వీఆర్వోలు పని ఒత్తిడి ఎక్కువగా ఉందని ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహిస్తామని తదుపరి నిర్వహించలేమని మండల తాసిల్దార్ బాలమురళీకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో వీఆర్ఓ సంఘ నాయకుడు రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో మరియు మండల కార్యాలయంలో సుమారు రాత్రి 10:00 సమయం వరకు విధులు నిర్వహిస్తూ ఉన్నాము మాకు పని ఒత్తిడి వల్ల అనారోగ్య పరిస్థితులు నెలకొన్నాయి కావున ఉదయం 8 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వీఆర్వోలు సంఘ నాయకులు పాల్గొన్నారు



### ముగిసిన ఈనారీల శిక్షణ..

గజపతినగరం, జనవరి 24 (ప్రభాతవార్త)

గత మూడు రోజులుగా స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన ఈనారీ, సిఆర్పిల శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఏపీఎం పి.నారాయణ రావు మాట్లాడుతూ, ప్రతీ 10 సంఘాలకి ఒక ఈనారీ, గ్రామ సంఘానికి ఇద్దరు సిఆర్పిలు అలాగే ప్రతీ సభ్యురాలు వారి జీవనోపాధి మెరుగు పరుచుటకు అవసరమైన ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులందరికీ ప్రతి కార్యక్రమం పై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు మూర్తి,సత్యనారాయణ, రామునాయుడు, కైలాష్, అకౌంటెంట్ పద్మ, సంతోష్, వివోఏలు,ఈనారీలు, సిఆర్పిలు పాల్గొన్నారు.

### కౌశల్?--2025 రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థుల ఘనత

నెల్లిమర్ల, జనవరి 24, ప్రభాతవార్త



కౌశల్-2025 రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయనగరం జిల్లా విద్యార్థులు నాలుగు బహుమతులు సాధించినట్లు జిల్లా కౌశల్ కో-ఆర్డినేటర్ శివుకు బంగారయ్య తెలిపారు. 8వ తరగతి పోస్టర్ విభాగంలో ఎ.సాయి వైష్ణవి (మలిచర్ల) కు ప్రథమ బహుమతి, దాడి తనుశ్రీ ( జరజాపు పేట )కు తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు.. 9వ తరగతి విభాగంలో సిహెచ్. సూర్య ప్రకాష్ (శ్రీరామ నగర్)కు ద్వితీయ బహుమతి గెలుచుకోగా, జి.భార్గవి (అయ్యన్నపేట)కు కన్సోలేషన్ ప్రైజ్ లభించినట్లు బంగారయ్య తెలిపారు . వీరికి నగదు బహుమతులు అందాయని తెలిపారు.ఈ నగదు బహుమతులను డీఈఓ యు.మాణిక్యంనాయుడు, డిప్యూటీ డీఈఓ కె.వి.రమణ, డీసీఈ బోర్డు చైర్మన్ సన్యాసిరాజు చేతుల మీదుగా అందజేశారు. జిల్లాకు మంచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చినందుకుగాను జిల్లాకోఆర్డినేటర్ బంగారయ్యను అభినందించారు. పిల్లలను, తల్లిదండ్రులను ప్రశంసించారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా పయనించాలి : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, జనవరి 23 (ప్రభాతవార్త)

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా మనమంతా పయనించాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కొత్తచెరువు సమీపంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్ పారిశుధ్య పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత, మహిళలు సంపూర్ణ పారిశుధ్యంపై దృష్టి సారించాలని అదే చంద్రబాబు నాయుడు కోరికంటున్నారన్నారు. గతంలో యువజన సంఘాలు పారిశుధ్య పనులను కీలకంగా భావించి చేపట్టేవని కానీ నేడు ఈ కార్యక్రమాలను మనమంతా ఐక్యతతో మన పరిసరాలను మనమే పరిశుభ్రం చేసుకోవాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, ఏఎంసీ ఛైర్మన్ మణి చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, దేశం నేతలు బెందాళం తిరుమలరావు, రంగారావు, బాసుదేవ్ రౌళో, ఆరంగి త్రివిక్రమరావు, బెందాళం సురేష్, ఎంపీడీవో హెల్త్ త్రినాథ్, ఎంఈఓ ధనుంజయ మజ్జి, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో తలగాని మోహనరావులతో పాటు పలువురు అధికారులు, తెలుగుదేశం నేతలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలలో కలుపు తీసే పరికరం పరిశీలించిన ఎమ్మెల్యే

కవిటి, జనవరి 24 ప్రభాతవార్త:



ఆరుతడి పంటలలో కలుపు తీయడానికి అనువైన పరిక రం సైకిల్ వేడిని లీడర్ శాసనసభ్యులు మరియు విప్ బెందాళం అశోక్ పరిశీలించారు. రాగి వంటి ఆరుతడి పంటలలో కలుపు నివారణకు ఉపయోగపడే ఈ పరికరం జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు అందజేయ నున్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 110 పరికరాలు రైతులకు సరఫరా కోసం అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచాలకులు భవాని శంకర్ తెలియజేశారు. కంచిలి,కవిటి, సోంపేట మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ సోషల్ మీడియా వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా గౌరినాయుడు



రణస్థలం, జనవరి 24 ప్రభాతవార్త :

వైసీపీ సోషల్ మీడియా వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా రణస్థలం మండల కేంద్రం జే ఆర్ పురం పరిధిలో గల పిన్నింటిపేట గ్రామానికి చెందిన పిన్నింటి గౌరినాయుడు నియమితులయ్యారు. ఆపార్టీ అధిష్టానం వివిధ హోదాల్లో నియమితులైన వారి జాబితాను విడుదల చేసింది. పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పగించిందని, పార్టీ బలోపేతానికి తాను మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## 'గుండ' కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, జనవరి 24 ప్రభాతవార్త:



కౌన్సిలర్ నుంచి మంత్రి స్థాయికి ఎదిగి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన గుండ అప్పలసూర్యనారాయణ మరణం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రజానీకానికి తీరనిలోటని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కుటుంబాన్ని శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఓదార్చారు. అప్పలసూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు చేసి నివాళులర్పించారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా గెలిచి, రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్‌లో మాజీ మంత్రిగా చేసి, పార్టీ లైన్ దాటని నికార్సైన నాయకుడు అని అన్నారు. మచ్చలేని ప్రజా ప్రతినిధిగా గుండ అప్పలసూర్యనారాయణ జీవించారన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించుకోవాలి : కమిషనర్ రామచంద్రరావు



రాజాం, జనవరి 24 ప్రభాతవార్త

రాజాం పట్టణంలోని ప్రజలందరూ విధిగా టాయిలెట్స్‌ను ఉపయోగించటం వలన బహిరంగ మల, మూత్ర విసర్జనను అరికట్టవచ్చునని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతులుగా ఉండవచ్చునని మున్సిపల్ కమీషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలియచేశారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి రోడ్‌లోని 8వ స్వర్ణ వార్డులో ఉన్న స్లమ్ ఏరియాలో స్పెషల్ శానిటేషన్ చేయించటం జరిగింది. అక్కడి ప్రజల చేత తప్పని సరిగా టాయిలెట్స్ వినియోగించుకునేటట్లు, జీరో ఓపెన్ డెఫికేషన్ సందేశంపై ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, టి.యం.సి కె.రాజేష్ కుమార్, శానిటేషన్ సెక్రటరీలు, సి.ఓలు, ఆర్.పిలు పాల్గొన్నారు.

## డ్యాన్స్ వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం.. ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్

సీతంపేట, జనవరి 24 ప్రభాతవార్త



డ్యాన్స్ వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ స్పష్టం చేశారు. శనివారం మల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల సీవోఈ కళాశాలలో మన్యంలో డాన్స్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లా కలక్టర్ డాక్టర్ వై.ప్రభాకర్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన మన్యంలో డ్యాన్స్ కార్యక్రమం విద్యార్థులతో కలిసి డాన్స్ వేశారు. ఈ డాన్స్ వల్ల విద్యార్థుల్లో చురుకుదనం అలవడుతుందని అన్నారు. ప్రతీ శనివారం అన్ని పాఠశాలల్లో మన్యంలో డ్యాన్స్ కార్యక్రమం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో పీ.నారాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రతీ ఒక్కరి వజ్రాయుధం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.జగదీశ్ కుమార్



కంచిలి, జనవరి 24 ప్రభాతవార్త

ఓటు ప్రతీ ఒక్కరి వజ్రాయుధం అని ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగిన భారత దేశం ప్రతీ ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటూ యువతలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపేందుకు ప్రయత్నిస్తుంది. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్.పి.ఓ నరసింహ కుమార్ దాస్ విద్యార్థుల చేత ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి సమాజంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం గుర్తించబడాలంటే 18 ఏండ్లు నిండిన ప్రతీ పౌరుడు 'మై ఇండియా మై ఓటు' నినాదంతో ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని ఓటరు నమోదు ఆఫ్ లైన్‌లోనూ ఆన్ లైన్‌లోనూ సులభతరంగా నమోదు చేసుకోవచ్చని విచక్షణతో ఓటును వినియోగించుకొన్నట్లయితే పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవొచ్చునని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ నరసింహ కుమార్ దాస్ అధ్యాపకులు కె.సి.హెచ్ పట్నాయక్ మరియు రాంబాబు, చలపతిరావు, సోమేశ్వరరావు, బబితా కుమారి, కోదండరావు, సాలీనా వెంకట్రావు అధ్యాపకేతర సిబ్బంది, భుభన పాల్గొన్నారు.

## జగన్‌కు, అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా విద్యార్థి విభాగపు సెక్రటరీ యండ యుగంధం

పలాస, జనవరి 24 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో సామాన్య వ్యవసాయం కుటుంబానికి చెందిన వ్యక్తి అయినా పలాసతో పాటు శ్రీకాకుళం జిల్లాలో గల అన్ని నియోజకవర్గాలలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన యండ యుగంధర్‌కు జిల్లా విద్యార్థి విభాగపు సెక్రటరీగా అవకాశం ఇచ్చిన వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డికు యండ యుగంధర్ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతీరోజు జగనన్న కోసం ఇష్టంగా పనిచేయడం ఒక కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. గత 14 ఏళ్లుగా పార్టీ కోసం పదవులు ఉన్నా లేకున్నా మా నాయకుడు కోసం పార్టీ కోసం పనిచేసే అవకాశం దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జగనన్న అప్పజెప్పిన ఈ బాధ్యతను ఒక గౌరవంగా భావిస్తూ పార్టీకోసం శక్తివంచన లేకుండా నావంతు ప్రయత్నం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. నేను వేసే ప్రతి అడుగులో తన స్వరం, వరం అందించే నా ఆరాధ్య నాయకుడు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కూడా హృదయ పూర్వకంగా చేతులెత్తి శిరస్సు వంచి నమస్సుమాంజలి తెలియజేస్తున్నానని అన్నారు. నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రంగ ప్రవేశం చేసినప్పటి నుండి నేటి వరకు నాతో ఉన్న ప్రతి ఒక్క వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కూడా హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు సీసీ రహదారులకు నేడు శంకుస్థాపన

ఆముదంవలస, జనవరి 24 (ప్రభాతవార్త)



బొబ్బిలి పేట గ్రామంలో పలు సీసీ రహదారులకు ఆదివారం ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బొబ్బిలిపేట సర్పంచ్ గోందు రమణమూర్తి శనివారం తెలిపారు. పాలకొండ రోడ్డు నుండి వెదుళ్లవలస వరకు సుమారు ఐదు కిలోమీటర్లు వరకు ఒక కోటి 80 లక్షల రూపాయలతో రహదారికి ఎమ్మెల్యే రవికుమార్ శంకుస్థాపన చేస్తారని సర్పంచ్ రమణమూర్తి తెలిపారు. అలాగే బొబ్బిలిపేట గ్రామంలో సుమారు 10 లక్షల రూపాయలతో సిసి రహదారులకు శంకుస్థాపన చేస్తారని సర్పంచ్ తెలిపారు. ఈ రహదారుల నిర్మాణంతో ఎన్నో ఏళ్ల నుంచి పరిసర ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న రహదారులకు నేడు కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయడంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పట్టణ వైస్సార్సీపీ కార్యకర్తల వివరాలు నమోదు చేయాలి

ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త:



మున్సిపల్ ఛైర్‌పర్సన్ చాంబర్‌లో ఇచ్ఛాపురం నియోజకవర్గం, ఇచ్ఛాపురం పట్టణ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కమిటీల నియామకం, కమిటీ కార్యవర్గంలో చేరిన కార్యకర్తల యొక్క గుర్తింపు కార్డుల కొరకు ఫొటోలు, ఓటర్ కార్డ్ నంబర్లు నమోదుపై చర్చించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి అవసరమైన విషయ, వస్తు సమీకరణకు అవలంభించవలసిన విధానం గూర్చి తెలియజెప్పారు. ఫొటోలు ఓటరు కార్డు నెంబర్లు సంబంధిత యాప్‌లో నమోదుకు ప్రతి వార్డు నుంచి కార్యకర్తలు సహకరించాలని కౌన్సిలర్‌లు, నాయకులని శ్యాంప్రసాద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సుగ్గు ప్రేమ్‌కుమార్, ఇచ్ఛాపురం నియోజకవర్గం మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కాళ్ళ సత్యరాజ్ యాదవ్, వైసిపి యువజన విభాగం నాయకుడు, ఛైర్‌పర్సన్ ప్రతినిధి పిలక దేవరాజు (సంతు), రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రత్తి అన్వేష్, ఎస్.సి విభాగం కార్యదర్శి సల్ల దేవరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, కౌన్సలర్లు చిడిపోతు జగన్, పొన్నపువ్వుల తేజేశ్వరరావు, చాట్ల తిరుపతి, నీలాపు డిల్లీ, పరపటి కోటి, యువ నాయకులు సాలిన గాంధీ, సఫీ, పటాని కృష్ణ, పిల్లయ్య, యువనాయకులు, వార్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోండి : ఏడి డాక్టర్ ప్రభా మాణిక్యరావు



వీరఘట్టం, జనవరి 24 ప్రభాతవార్త :

ఈ నెల 19 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని సహాయ సంచాలకులు (ఏడి)డాక్టర్ ప్రభా మాణిక్యరావు అన్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని వండువ, హుస్సేనుపురం, కిమ్మి గ్రామాల్లో ఈ శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 63 గర్భకోశ వ్యాది చికిత్సలు, 138 దూడలకు నట్టల నివారణ మందులు, 204 పశువులకు నట్టల నివారణ మందులు అందివ్వడంతో పాటు 146 పశువులకు వివిధ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. అలాగే 1450 గొర్రెలు, మేకలకు సామూహిక నట్టల నివారణ మందులను పెట్టించడం జరిగిందన్నారు. ఈ శిబిరాలన్నీ స్థానిక మండలం పశువైద్యధికారి డా.చైతన్య శంకర్ ఆధ్వర్యంలో జరుగుగా ఇందులో పశువైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో న్యాయ సహాయ క్లినిక్ ప్రారంభం

వీరఘట్టం, జనవరి 24 ప్రభాతవార్త



ఈ నెల 25 వ తేదీన కలెక్టరేట్‌లో న్యాయ సహాయ క్లినిక్ (లీగల్ ఎయిడ్ క్లినిక్ )ను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని రెవిన్యూ క్లినిక్‌లో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఈ క్లినిక్ ప్రారంభం కానుందని తెలిపారు. అనంతరం సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## వంశధార ప్రధాన కాలువలోకి చెత్తాచెదారం



కోటబొమ్మాళి, జనవరి 24 ప్రభాతవార్త:

మండలం జర్జంగి గ్రామంలోని ఇంటింటి నుంచి సేకరించిన చెత్తాచెదారం గ్రామానికి పక్కనే ఉన్న వంశధార ప్రధాన కాలులోకి వేస్తున్నారు. దీంతో కాలువలోని వేసిన చెత్తాచెదారంతో కాలువ పూడ్చుకుపోవడంతో పాటు నీరు కలుషితం అవుతుందని దీంతో కాలువలో స్నానాలు చేస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కాలువలో ఉన్న తుముల్లోకి ఈ చెత్తాచెదారం వెళ్లి మూసి పోవడంతో పిల్ల కాలువలకు నీరు రాక రైతులు అందోళన చెందుతున్నారు. ఇంటింట నుంచి సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించాల్సి ఉండగా అక్కడ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వల్ల చెత్తను సేకరించిన వారు గ్రామానికి దగ్గరలో ఉన్న వంశధార ప్రధాన కాలువలో వేస్తున్నారు. దీంతో కొంత కాలువ గట్టుపై ఉండగా మరి కొంత కాలువ నీటిలో కలిసి వెళ్లిపోతుంది. ఈ విషయం వంశదార కాలువకు అనుకొని ఉన్న సచివాలయం అధికారులకు సిబ్బంది తెలిసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా వంశధార అధికారులు వంశదార ప్రధాన కాలువలో చెత్తను వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## శాంతినికేతన్‌లో బాలిక దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త:



శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సభకు స్కూల్ ఛైర్మన్ డి.కృష్ణ మూర్తిరెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి మరియు వారికి విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, జనవరి 24న భారతదేశంలో జాతీయ బాలికా దినోత్సవంగా జరుపుకుంటారని జాతీయ బాలికా దినోత్సవం సమాజం నుండి సమాన గౌరవం, విలువను కోరుతుంది. జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ఆలోచన, మహిళల పట్ల సమాజంలో పాతుకుపోయిన అభిప్రాయాలను మార్చడానికి సహాయపడటంతో పాటు వారికి మంచి భవిష్యత్తును వాగ్దానం చేసే సమాన విద్యా అవకాశాలు మరియు వనరులను పొందడంపై దృష్టి పెడుతుందని అన్నారు. స్కూల్ మేనేజర్ కే.సి. పూరి ఉపాధ్యాయులు శంకర్, శ్రీధర్, రవి, రాజ్యలక్ష్మి, శాంతి, మీనా, స్నేహ, పార్వతి, శిరీష, ప్రమీల, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రెటరీ డి.హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్ పి యల్స్ నిహారిక, యువ శ్రీ పాల్గొన్నారు.

## వెల్లి విరిసిన ఆధ్యాత్మిక చింతన - జగతి జగదీశ్వరాలయానికి భక్తుల తాకిడి



కవిటి, జనవరి 24 (ప్రభాతవార్త)

మండలం జగతి గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ జగదీశ్వర స్వామి ఆలయంలో శనివారం వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య జగదీశ్వర స్వామి స్వర్ణోత్సవ కార్యక్రమాలు ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో వేలాదిమంది భక్తుల మధ్య జరిగాయి. 50 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ జగదీశ్వర స్వామి ఆలయంలో గత రెండు రోజులుగా పూజారి కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహింపబడుతున్నాయి. శనివారం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు స్థానిక ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వేలాది మంది మహిళలు జగదీశ్వర స్వామి పూజారి కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మరియగిరి యాత్రకు పగడ్బందీ ఏర్పాట్లు : సి ఐ ప్రసాదరావు

వీరఘట్టం, జనవరి 24 ప్రభాతవార్త



ఈ నెల 30వ తేదీన జరగనున్న మరియగిరి యాత్రకు పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఐ ఎ.ప్రసాదరావు విలేకరులకు తెలిపారు. శనివారం ఆయన స్థానిక ఎస్ఐ షణ్ముఖరావుతో కలిసి వెంకంపేట దరిలో ఉన్న మరియగిరి ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. బందోబస్తు ఏ విధంగా ఏర్పాటు చేయాలి, పార్కింగ్ ఏర్పాటు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ యాత్రకు భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అంతరాయం జరగకుండా తగు భద్రత దృష్ట్యా బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో పలు వీధులకు కొత్త కొళాయిలు కోసం పరిశీలన



పాతపట్నం, జనవరి 24 ప్రభాతవార్త:

స్థానిక జుబ్లీ రోడ్ నుంచి దేవాంగుల వీధికి మధ్యలో ఉన్న వీధులకు సరిగ్గా త్రాగునీరు సదుపాయం లేకపోవడంతో సదరు సమస్యపై ఆ వీధులకు సంబంధించిన వారు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్థానిక నాయకులకు, అధికారులకు ఆ వీధులను పరిశీలించి కొత్తగా కొళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో శనివారం స్థానిక టిడిపి నాయకులు, పంచాయతీ అధికారులు కలిసి ఆ వీధులను పరిశీలించారు. త్వరలోనే కొత్తగా కొళాయిలు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మేజర్ పంచాయతీ ఈవో రామచంద్రరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్, అమ్మవారి ఆలయ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, రఘుబాబు, వార్డు మెంబర్ దుర్గారావు, సిర్ల ప్రభాకర్, కనకల కర్రన్న, కనకల సింహాద్రి, బోడ చందు, కొండాల శ్రీను, ఉపేంద్ర ఆచారి, ఎర్ర రవి, ఎల్ సన్యాసిరావు, బాలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాకుళం వార్త



## పశుపోషణతో గిరిజనుల ఆర్థిక అభివృద్ధి: డాక్టర్ అనిల్



పాతపట్నం, జనవరి 24 ప్రభాతవార్త:

పాడి పశువులు, గొర్రెలు, మేకలు మరియు కోళ్ల పెంపకం ద్వారా జీవనోపాధి పొందవచ్చునని పాత పట్నం మండలం రంకిణిలో శనివారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో కొరసవాడ పశు వైద్యులు డాక్టర్ అనిల్ తెలియజేశారు. ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని రంకిని పంచాయతీ సర్పంచ్ బైదలాపురం సింహాచలం ప్రారంభించారు. గొర్రెలు, మేకలు, దుక్కి పశువులు, కోళ్లకు చికిత్సను అందించి కావలసిన పశువులకు మందులు పంపిణీ చేశారు.ఆరోగ్య శిబిరంలో కొరసవాడ పశు చికిత్సాలయం పశువైద్య సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోండి



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త:

శ్రీకాకుళం జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంనకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4000 స్పాన్సర్ షిప్ కొరకు దిగువ తెల్పిన అర్హతలు కలిగిన నిరుపేద పిల్లల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఇచ్ఛాపురం ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.రాజేశ్వరి చెప్పారు. 31.03.2026 నాటికి 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలు, తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి, వారి ఇతర కుటుంబ సభ్యులతో నివసిస్తున్న అనాథ పిల్లలు, తల్లిదండ్రులు ఇరువురూ క్యాన్సర్, డయాలసిస్ వంటి ప్రాణాంతక వ్యాధిగ్రస్తులైతే వారి పిల్లలు, హెచ్ఐవి వ్యాధి బారిన పడిన తల్లిదండ్రుల పిల్లలు, ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ / ఇతర ప్రభుత్వ పథకాలు లబ్దిపొందని క్యాన్సర్, తలసేమియా, సికిల్ సెల్ మొదలగు వ్యాధిగ్రస్త పిల్లలు, బాలల న్యాయ (ఆధరణ రక్షణ) చట్టం 2015 ప్రకారం సంరక్షణ లేదా ఆధరణ అవసరమైన పిల్లలు ఫ్రీ కేటగిరిలలోని ప్రభుత్వ పాఠశాలలు/కళాశాలలో చదువుతున్న పిల్లలకు ప్రాధాన్యత బాల్య వివాహాలు నిర్మూలన లక్ష్యంగా పాక్షిక అనాథ (తల్లి లేదా తండ్రి మరణించినవారు) కేటగిరిలో ప్రభుత్వ పాఠశాలలు/కళాశాలలో 10వ తరగతి, ఇంటర్ లేదా సమానమైన విద్యనభ్యసి స్తున్న బాలికలు. ఫోక్సో బాధిత పిల్లలు అర్హులని చెప్పారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.72,000 మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ.96,000లకు మించరాదని, పిల్లలు కుటుంబాన్ని విడిచిపెట్టి ప్రభుత్వ లేదా ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్(సి.సి.ఐ)/ హాస్టల్/రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో చదివిన పిల్లలు అనర్హులని, 2024-25 సం. లబ్దిదారు పిల్లలు మరల స్పాన్సర్ షిప్ కొరకు దరఖాస్తు చేయనవసరం లేదని చెప్పారు. దరఖాస్తు కొరకు స్థానిక అంగన్వాడీ కార్యకర్త లేదా సచివాలయం మహిళా పోలీస్‌ని సంప్రదించి, గడువు తేదీలోగా దరఖాస్తు సమర్పించాలని అన్నారు.

## నానో యూరియా దిశగా రైతులు మళ్లాలి

### -అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 24 (ప్రభాతవార్త):

యూరియాను అవసరానికి మించి వాడటం వల్ల సాగు భూములు సారం కోల్పోయి, దీర్ఘకాలంలో నేల బలహీనపడే ప్రమాదం ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ రూపొందించిన మినుము సాగు బ్రోచర్‌తో పాటు, యూరియా మితిమీరిన వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నామని అన్నారు. రసాయన ఎరువుల వాడకం పెరగడం వల్ల నేలలో ఆమ్లత్వం పెరిగి, సేంద్రీయ పదార్థం తగ్గిపోతోందని అన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమై ప్రజారోగ్యంపై కూడా ప్రభావం పడుతోందని హెచ్చరించారు. సాంప్రదాయ యూరియాకు బదులుగా రైతులు నానో యూరియాను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. తక్కువ మోతాదులో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే నానో యూరియా వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించారు. సమతుల్య ఎరువులతోనే సుస్థిర సాగు రైతులు తమ పొలాల్లో విచ్చలవిడిగా ఎరువులు వేయకుండా, తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. నేల స్వభావాన్ని బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వాడితేనే నాణ్యమైన దిగుబడులు వస్తాయని, మినుము సాగులో విత్తన శుద్ధి నుంచి తెగుళ్ల నివారణ వరకు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియాపై శిక్షణ ఇచ్చి, వారిని ఆధునిక సాగు దిశగా ప్రోత్సహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాథ స్వామి, ఏడీఏ జగన్మోహన్ రావు, ఏడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

ప్రజా సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోటెత్తారు. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలకు మంత్రి స్వయంగా వినతులు స్వీకరిస్తూ భరోసా కల్పిస్తున్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్ అందజేత

కంచిలి, జనవరి 24 ప్రభాతవార్త:



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొత్తంపురం నందు కంచి కామాక్షి యువజన సంఘ సభ్యులు 18000 రూపాయల విలువైన బ్రదర్ 535 డబ్ల్యుడి ప్రింటర్ మరియు 4000 రూపాయల విలువైన ఒలింపియాడ్ మాథ్స్ పుస్తకాలు, నవోదయ పుస్తకాలు అందజేశారు. పిల్లలనందు పోటీ తత్వాన్ని పెంచడానికి, ఎక్కువ ప్రాక్టీస్ చేయడం ద్వారా పిల్లల ప్రతిభ పాటవాలు ఇంకా పెంచడానికి ఈ ప్రింటర్ ఉపయుక్తంగా ఉంటుందని సంఘ సభ్యులు పేర్కొన్నారు. అలాగే మరో దాత మద్ది లక్ష్మీనారాయణ 2000లతో విద్యార్థులందకి ఐ డి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుడియా రోజా, సహ ఉపాధ్యాయిని గోండేల అనూష, కంచి కామాక్షి సంఘ సభ్యులు, యువత, ఎస్ఎంసి ఛైర్మన్ మద్ది జయ పాల్గొన్నారు.

## ఓటు ప్రతి ఒక్కరికి వజ్రాయుధం

కవిటి, జనవరి 24 ప్రభాతవార్త:



కవిటి ఎస్‌విజె ఆవరణలో శనివారం ఉదయం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా ఎస్‌విజే డిగ్రీ కాలేజీ యూనిట్ 1 మరియు 2 ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌విజే డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.భాస్కర్ రావు మాట్లాడుతూ దేశంలో బలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే ఓటు వజ్రాయుధం అని మంచి ప్రభుత్వం ఏర్పాటుకు యువత కీలకమని, 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ భాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విజే ప్రిన్సిపాల్ ఎం.భాస్కర్ రావు, ఏఓ జోష్ కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ ఆర్.మహేష్, స్టాఫ్ పాల్గొన్నారు.



